సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉత్తరాంధ్ర
సోమవారం 14-4-2025
పేజీలు: 8



# నేతలకు వాతలు.. అధికారులకు కాసులు...!

- కూటమి ప్రభుత్వ నిర్ణయంపై తీవ్ర చర్చ
- పురపాలక నేతల్లో నైరాశ్యం

(సూర్య ప్రధాన ప్రతినిధి, విశాఖపట్నం)

కూటమి ప్రభుత్వం తాజాగా తీసుకోబోతున్న ఓ నిర్ణయంపై రాష్ట్ర పురపాలక వర్గాల నేతల్లో తీవ్ర స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. ప్రభుత్వం కనుక నూతన నిర్ణయం అమలు చేస్తే పురపాలక వర్గాల్లో మత ఉనికి ప్రశ్నార్థకం అవుతుందనేది వీరి వాదన. మునిసిపాలిటీలు, నగర పాలక సంస్థలకు సంబంధించి కూటమి సర్కారు సంచలన నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. మున్సిపాలిటీల్లో ప్రస్తుతం పలు ఆస్తులను అద్దెకు ఇచ్చి వాటి ద్వారా వస్తున్న ఆదాయాన్ని ఇతర ఖర్చులకు వినియోగిస్తున్నారు. ముఖ్యంగా విశాఖపట్నం, విజయవాడ, తూర్పు, పశ్చిమ గోదావరి, తిరుపతి, గుంటూరు, కర్నూలు, అనంతపురం, కడప ఉమ్మడి జిల్లాల్లోని నగర పాలక సంస్థలకు అద్దెలు, స్థలాల లీజుల ద్వారా భారీ ఎత్తున ఆదాయం వస్తోంది. ఇలా వస్తున్న ఆదాయాన్ని మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల బ్యాంకు ఖాతాల్లో జమ చేసి కౌన్సిల్ తీర్మాణం తీసుకుని వాటిని వివిధ అభివృద్ధి పనులకు ఖర్చు పెడుతున్నాయి. ప్రస్తుతం కూడా అలానే జరుగుతోంది. అయితే ఇలా కార్పొరేషన్ లోని మేయర్‌లు, కౌన్సిల్ చైర్మన్‌లు నిధులు తీసుకుని స్వయంగా ఖర్చు చేస్తున్న క్రమంలో నిధుల దుర్వినియోగం పెరిగిపోయిందన్న వాదన బలంగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ముఖ్యంగా సీఎం చంద్రబాబు ఈ విధానాన్ని మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. దీనిలో భాగంగా అధికారులకే నేరుగా సదరు నిధులు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. అంటే అద్దెలు, లీజుల రూపంలో వస్తున్న ఆదాయాలను ప్రత్యేక ఖాతాల్లో జమ చేసి వాటిని కార్పొరేషన్ కమిషనర్, ఆయా జిల్లాల కలెక్టర్ల అధీనంలో ఉంచనున్నారు. వారే స్వయంగా ఆయా నిధులను ఖర్చు చేసేలా జీవో తీసు కువస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇదే జరిగితే నగరాలు, పట్టణాలు మరింత అభివృద్ధి చెందడంతోపాటు ప్రాధాన్యాల వారీగా పనులు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్న ఆలోచనతో ఉన్నారు. అయితే ఈ నిర్ణయం బాగానే ఉన్నా రాజకీయంగా కార్పొరేషన్లు, మునిసిపాలిటీ పాలకవర్గాలు దీనిని తీవ్రంగా వ్యతిరేకించే అవకాశాలు లేకపోలేదు. నిధుల వినియోగం అనేది (తరువాయి 2వ పేజీలో)

## నేడు అంబేద్కర్ జయంతి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



2వ పేజీలో



## కోటవురట్ల కైలాసపట్నంలో బాణాసంచా కర్మాగారంలో పేలుడు 8 మంది మృతి

3వ పేజీలో



# విశాఖలో అంధకారం

- వెలగని వీధి దీపాలు.. అలుముకున్న చీకట్లు
- అధికారుల నిర్లక్ష్యం.. మారని గుత్తేదారు తీరు
- నగరంలో 1.18 లక్షల ఎల్ఈడీ వీధి లైట్లు
- 50 శాతం కూడా పనిచేయని పరిస్థితి
- కేవలం నోటీసులిచ్చి చేతులు దులుపుకుంటున్న అధికారులు
- ఏటా రూ.12 కోట్లు ప్రజా ధనం వృథా

**ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖను అంధకారం వెక్కిరిస్తోంది. ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యంతో వీధి దీపాలకు గ్రహణం పట్టుకుంది. ప్రతి ఏటా రూ.కోట్లలో ప్రజాధనం వృథా అవుతున్నా.. సగం నగరం చీకట్లో మగ్గిపోతోంది. సిటీ ఆఫ్ డెస్టినీగా ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తున్న విశాఖ.. ఇపుడు సిటీ ఆఫ్ డార్క్‌గా మారిపోతోంది. చీకటి పడితే చాలు.. చీకట్లు అలుముకుంటున్నాయి. రహదారులు మృత్యుకుహరాలుగా మారిపోతున్నాయి. నగరంలో అట్టహాసంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడీ లైట్లు దిష్టిబొమ్మల్లా మిగిలిపోతున్నాయి. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా సుమారు 60 వేల విద్యుద్దీపాలు మూలకు చేరిపోయాయి. 48 గంటల్లో వాటిని మార్చాల్సి ఉన్నప్పటికీ.. అధికారుల చేతకానితనం.. కాంట్రాక్టర్లకు వరంగా మారిపోయింది.**

(విశాఖపట్నం సిటీ ప్రతినిధి)

2014లో హుదూద్ తుఫాన్ తరువాత నగరంలో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేయాలని అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. దీంతో జీవీఎంసీ అధికారులు నగరంలో 1.18 లక్షల ఎల్ఈడీ వీధి లైట్లు ఏర్పాటుతో పాటు నిర్వహణకు ఢిల్లీకి చెందిన ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీస్ లిమిటెడ్(ఈఈఎస్ఎల్) ఏజెన్సీలో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఏడేళ్ల పాటు లైట్ల నిర్వహణకు గాను రూ.85 కోట్లు చెల్లించేందుకు జీవీఎంసీ అధికారులు అంగీకరించారు. ఈ ఒప్పందంలో భాగంగా వీధి దీపం వెలగకపోతే.. 48 గంటల్లో దాన్ని మార్చాల్సి ఉంటుంది. ఆలస్యమైతే రోజుకు రూ.50 చొప్పున జీవీఎంసీకి కాంట్రాక్ట్ సంస్థ చెల్లించాలని ఒప్పందంలో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే ఈ ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు సమయంలో వీధి లైట్ల కాంతి సరిపోవడం లేదని ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి కొంత అసంతృప్తివ్యక్తమైంది. అయినప్పటికీ.. అధికారులు వాటిని పట్టించుకోకుండా నగరంలో 1.18 లక్షల ఎల్ఈడీ వీధి లైట్లు ఏర్పాటు చేయించారు. అవి కొద్ది రోజులకే మరమ్మతులకు గురయ్యారు. ప్రారంభంలో వాటి స్థానంలో కొత్తవి మార్చినప్పటికీ.. ఆ తరువాత కాంట్రాక్ట్ సంస్థ పట్టించుకోవడం మనేసింది. 2022తో ఏజెన్సీ ఒప్పంద గడువు పూర్తయ్యింది.

అయినప్పటికీ కొంతకాలం అదే ఏజెన్సీకి అప్పగించారు. అయితే నగరంలో సగం లైట్లు కూడా వెలగకపోవడం, ఏజెన్సీ కూడా వాటి మరమ్మతులు చేయడంలో విఫలమవడంతో సదరు సంస్థను తప్పించి జీవీఎంసీయే స్వయంగా వీధి దీపాల నిర్వహణ బాధ్యతలు చేపట్టింది. అయితే 2023లో మళ్లీ వీధి లైట్ల నిర్వహణకు జీవీఎంసీ ఆసక్తి వ్యక్తీకరణ టెండర్లు ఆహ్వానించింది. ఇందులో ఏడేళ్ల పాటు నిర్వహణకు ఎన్‌బీఎం ఏజెన్సీతో ఒప్పందం చేసుకుంది. దీని ప్రకారం ప్రతీ ఏటా రూ.12 కోట్లు చెల్లిస్తూ వస్తోంది. కానీ ప్రస్తుతం నగరంలో 58 వేల వీధి దీపాలు వెలగడం లేదు. 48 గంటల్లో వాటిని మార్చుచేయాల్సి ఉన్నప్పటికీ.. ఈ ఏజెన్సీ కూడా మరమ్మతులు చేయడంలో విఫలమవుతోంది. (తరువాయి 2వ పేజీలో)

# మేయర్ పీఠంకై కూటమి నేతల కసరత్తు

**విశాఖపట్నం, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్:** మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెట్టిన నేపథ్యంలో దశపల్లా ఎగ్జిక్యూటివ్ కోర్టు హోటల్‌లో కూటమి ప్రజా ప్రతినిధులు ఆదివారం సమావేశమయ్యారు. మేయర్ ఎన్నిక నేపథ్యంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ , విశాఖ ఎంపీ ఎం. భరత్, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్ రాజు, కొణతాల రామకృష్ణ , వంశీ కృష్ణ శ్రీనివాస్ , గంటా శ్రీనివాసరావు , గణబాబు , పంచకర్ల రమేష్ బాబు , ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి , వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, ఎన్‌టిఆర్ వైద్య సేవ చైర్మన్ సుధాకర్, విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఏపీ కార్పొరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జీ , జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాస్ తదితరులు సమావేశమయ్యారు. జీ వీఎంసీ మేయర్ సీటును చేజిక్కించుకోవటం కోసం జరిగే



ఎన్నికపై వీరంతా చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్యేలు తమ అభిప్రాయాలను తెలియజేశారు. జీవీఎంసీ మేయర్ పీఠాన్ని దక్కించుకునేందుకు అవసరమైన బలం ఉన్నందున అవిశ్వాసం నెగ్గేందుకు ఎన్నిక జరిగే రోజు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు.

# నేడు అంబేద్కర్ జయంతి

**విశాఖపట్నం, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం అట్టహాసంగా నిర్వహించనున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రామారావు తెలిపారు. ఉదయం 10.00 గంటలకు ఎల్.ఐ.సి. భవన కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలంకరణ, అనంతరం ఫుడ్ కోర్టు సమీపంలో పబ్లిక్ మీటింగు ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు, అంబేద్కర్ ఆశయ సాధన కోసం పని చేసే వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ మేరకు ఎల్.ఐ.సి. కూడలి, ఫుడ్ కోర్ట్ సమీపంలో అన్ని రకాల ఏర్పాట్లు చేసిన్నట్లు పేర్కొన్నారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యమై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఓ ప్రకటన ద్వారా కోరారు.

## బాణాసంచా ప్రమాదంలో మృతులకు తక్షణ సాయంగా రూ. 15 లక్షలు

### ఎంపీ భరత్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్



**విశాఖపట్నం, ఏప్రిల్ 13, మేజర్న్యూస్ :** అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలంలోని కైలాస పట్టణంలో బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన విషాదకర ప్రమాదంపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో విశాఖ ఎంపీ శ్రీ భరత్‌తో కలసి ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ కైలాస పట్టణంలో బాణసంచా తయారీ కేంద్రంలో చోటుచేసుకున్న పేలుడు ఘటనలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరంగా పేర్కొన్నారు. అత్యంత దురదృష్టకర సంఘటనగా వెల్లడిరచారు. ఈ ఘటనపై వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రివర్యులు నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారని ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి కుటుంబానికి రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం, మానవతా దృక్పథంతో ఈ నిర్ణయం తీసుకుందన్నారు. గతంలో ఇటువంటి ఘటనల్లో రూ.5 లక్షల పరిహారం మాత్రమే ఇచ్చేవారని అయితే ఇప్పుడు తక్షణమే సాయంగా రూ. 15 లక్షల చొప్పున అందించనున్నామని తెలిపారు. ఘటన జరిగిన వెంటనే హెూం మంత్రి వంగలపూడి అనిత, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, ఇతర ఉన్నతాధికారులు సంఘటనా ప్రాంతాన్ని పరిశీలించి, భద్రతాపరమైన అంశాలపై సమీక్ష నిర్వహించారని చెప్పారు. గాయపడిన ఆరుగురు బాధితులను విశాఖ కేజీహెచ్‌కి తరలించి అత్యుత్తమ వైద్యం అందించేందుకు వైద్య బృందాలు నిరంతరం శ్రమిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ తరహా ప్రమాదాలు పునరావృతం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన భద్రతా చర్యలపై సమీక్ష జరిపి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

### అనకాపల్లి ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

#### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్

అనకాపల్లి జిల్లాలో బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన భారీ అగ్ని ప్రమాద ఘటనలో 8 మంది మరణించడం, ఆరుగురు తీవ్ర గాయాలపాలవటం బాధాకరంగా పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లాలోని పరిశ్రమల్లో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ అధికారులు నిర్దిష్ట చర్యలు చేపట్టడం లేదని, ఈ ప్రమాద ఘటనల్లో అధికారుల అలసత్వం వెలుగు చూస్తోందని వెల్లడిరచారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అనకాపల్లిలో జరిగిన ప్రమాద ఘటనలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మృతుల కుటుంబాలకు నష్టపరిహారాన్ని, క్షతగాత్రులకు మెరుగైన ఉచిత వైద్య సహాయాన్ని అందించాలని రామకృష్ణ కోరారు.

## వక్ఫ్ బిల్లు రద్దు చేయాలంటూ శాంతియుత ర్యాలీ




**విశాఖపట్నం, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్:** ఇటీవల పార్లమెంట్ లో అమోదించబడిన వక్ఫ్ బిల్లు దేశ వ్యాప్తంగా ఆందోళనకు దారితీసింది. భారత దేశంలో అనేక ప్రాంతాల్లో ప్రజలు వీధుల్లోకి వచ్చి తమ అసంతృప్తిని వ్యక్త పరుస్తున్నారు. ప్రభుత్వం ఈ బిల్లును వెనక్కు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు. దేశ వ్యాప్తంగా కొనసాగుతున్న ఈ ఉద్యమానికి సాంఘిభావంగా ఆదివారం విశాఖపట్నం లోని డాబాగార్డెన్స్ అంబేద్కర్ విగ్రహం కూడలి నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు వక్ఫ్ బిల్లు రద్దు చెయాలంటూ ముస్లిం లంతా పెద్ద ఎత్తున శాంతియుత ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం మత పెద్దలు, నాయకులు మాట్లాడుతు ఇటీవల పార్లమెంట్ లో ఆమోదం తెలిపిన వక్ఫ్ సవరణ బిల్లులో లోపాలున్నాయన్నారు. ఈ మేరకు వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శాంతియుత ర్యాలీ చేపట్టామన్నారు. దేశం లో అనేక రాష్ట్రాలు కుడా ఈ బిల్లును వ్యతిరేకస్తున్నట్టు వారు పేర్కొన్నారు రాష్ట్రం లో ఈ బిల్లు అమలు చేయవద్దంటు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ర్యాలీ లో సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా అడ్వకెట్ ఎం జి ఎం ఖాన్, ముస్లిం పెద్దలు డా జహిర్ అహమ్మద్, ఐ హెచ్ ఫరూకి, రహమతుల్లా బేగ్, ఎస్ కే మునీర్,ఆల్ మాస్క్ అధ్యక్షులు హాజీ అహమదుల్ల ఖాన్, దేవరకొండ మార్కండెయులు (మొహమ్మద్ ఇబ్రహీం), కో ఆప్షన్ మెంబర్ షరీఫ్, ఎస్ కే మునీర్, మగబుల్,హాజీ మీర్ అబ్బాస్ హుసేన్,విశాఖలోని ఆయా మసీదుల నుండి మసీదు కమిటీ పెద్దలు, ముస్లిం లు పాల్గొన్నారు.

## టీటీడీపై అసత్య ప్రచారం: ఎమ్మెల్యే కిమిడి



**చీపురుపల్లి,ఏప్రిల్ 13 మేజర్ న్యూస్:** తప్పుడు ప్రచారాలతో మత విద్వేషాలు రెచ్చగొట్టాలన్నదే వైసీపీ కుట్ర, అందులో భాగంగానే వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ గోశాలపై నిరాదార ఆరోపణలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, స్థానిక ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఎక్కడో వేరే ప్రాంతంలో చనిపోయిన గోవుల ఫోటో చూపించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వైసీపీకి తప్పుడు ప్రచారం చేయడం కొత్త కాదు, గతంలో పింక్ డైమండ్ పై తప్పుడు ప్రచారం చేశారు, అధికారంలో ఉన్న గత ఐదేళ్లు ఏం తేల్చలేకపోయారని ఎద్దేవ చేశారు. తాను నాస్తికుడినని చెప్పుకున్న భూమన కరుణాకర్ రెడ్డి తన కుమార్తె వివాహం క్రిస్టియన్ పద్ధతిలో జరిపించలేదా, ఇక ఆయనకు వెంకటేశ్వరస్వామి మీద ఏమి విశ్వాసం ఉన్నట్టు?, వెంకటేశ్వర స్వామి నల్లరాయి పీకేస్తే పోతుందని గతంలో కరుణాకర్ రెడ్డి మాట్లాడలేదా?ఆయన ఇవాళ టీటీడీ గోశాలపై మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. ఆవులకు జియో టాకింగ్ చేయలేదనేది పచ్చి అబద్ధం, గోశాలలో 2,668 ఆవులకు జియో టాకింగ్ చేసి బర్త్ అండ్ డెత్ రిజిస్టర్ పగడ్బందీగా కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని స్పష్టం చేశారు. పాత గణంకాల ప్రకారం వృద్ధాప్యం, పలు అనారోగ్య సమస్యల వల్ల నెలకు 10 ఆవులు చనిపోతున్నాయి. సహజంగా మరణించిన మనుషులకే పోస్టుమార్టం చేయరు,ఇక సహజంగా మరణించిన ఆవులకు పోస్టుమార్టం ఎందుకు చేస్తారు? తప్పుడు ప్రచారాలతో మత విద్వేషాలు రెచ్చగొట్టాలన్నదే వైసీపీ కుట్ర, ప్రజలు గత ఎన్నికల్లో బుద్ధి చెప్పినా ఆ నాయకుల తీరు మారలేదన్నారు. టీటీడీ పవిత్రతను కాపాడేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. వైసీపీ నేతలు ఇకనైనా అసత్య ప్రచారం మానుకోవాలని వెంకటరావు హితవు పలికారు.

(మొదటి పేజీ తరువాయి)

# విశాఖలో అంధకారం

### ప్రజాప్రతినిధుల అరణ్యరోదన

వార్డులో వీధి దీపాలు వెలగకపోవడంతో చీకట్లు అలుము కుంటున్నాయని, కొత్త లైట్లు వేయాలని ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు.. ఎన్ని సార్లు అధికారులకు చెప్పినప్పటికీ అవి అరణ్యరోదనగానే మిగిలిపో తున్నాయి. వార్డుల్లో వీధీ లైట్లు లేకపోవడంతో అంధకారంలో ప్రజలు జీవనం సాగిస్తున్నారని కార్పొరేటర్లు ప్రతి కౌన్సిల్ సమావేశంలోను మండి పడుతూనే ఉన్నారు. అయినప్పటికీ.. పరిస్థితిలో మార్పు రావడం లేదు. కాంట్రాక్ట్ ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని అధికారులకు చెబుతున్నప్పటికీ.. కాంట్రాక్ట్ ఏజెన్సీపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమవుతున్నారు. విధి లైట్ల నిర్వహణ సక్రమంగా లేదని అధికారులు కాంట్రాక్ట్ సంస్థకు ఒకసారి నోటీసు ఇచ్చి వదిలేశారు. ఒప్పందం ప్రకారం 48 గంటల్లో వీధి లైట్లు మర్చనిపక్షంలో ఏజెన్సీని తప్పించి బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని కౌన్సిల్ సమావేశంలో చెప్పినప్పటికీ.. అధికారులు మాత్రం సాంకేతిక, న్యాయపరమైన చిక్కులు వస్తాయని చెప్పి నిమ్మకుండిపోతున్నారు.

### ఒప్పందానికి తూట్లు..

వీధి లైట్ల నిర్వహణ ఒప్పందాన్ని అమలు చేయడంలో ఏజెన్సీ పూర్తిగా విఫలమైంది. 48 గంటల్లో పాడైన విద్యుత్ లైట్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాల్సి ఉంది. లేనిపక్షంలో జీవీఎంసీకి ఫైన్ చెల్లించాలి. ఇప్పటి వరకు అలా జరిగిన పరిస్థితి లేదు. అలాగే ఈ నిర్వహణకు సంబంధించి గుత్తేదారు సంస్థ సుమారు 400 మంది కార్మికులను నియమించుకోవాల్సి ఉంది. కానీ కేవలం 140 మందిని నియమించి ప్రతీ ఏటా రూ.12 కోట్లు కాజేస్తోంది. దీంతో నగరంలో అనేక ప్రాంతాలు చీకట్లో ఉండిపోతున్నాయి. నగర నడిబొడ్డునే కాకుండా హనుమంతవాక జంక్షన్ నుంచి సింహాచలం బీఆర్‌టీఎస్ రోడ్డులోను సగానికి పైగా విద్యుత్ దీపాలు వెలగడం లేదు. ఇక శివారు ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది.

### మృత్యుకుహరాలుగా రహదారులు.. పెరుగుతున్న నేరాలు

చీకట్లు రాజ్యమేలుతుండడంతో రహదారులు మృత్యుకుహరాలుగా మారుతున్నాయి. నగరంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఇటువంటి ప్రాంతాల్లోనే సంభవిస్తుండడం గమనార్హం. అలాగే లైటింగ్ లేకపోవడం అసాంఘిక శక్తులకు వరంగా మారుతోంది. దీనిపై నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి స్వయంగా జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లారు. కొన్ని చోట్ల విద్యుత్ లైట్లు వేయించారు. పరిస్థితి ఇలాగే ఉంటే.. విశాఖ బ్రాండ్ దెబ్బతినే ప్రమాద ముంది. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి నగరంలో విద్యుద్దీపాల నిర్వహణను చక్కదిద్దాలని ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు.

# అధికారులకు కాసులు..!

కీలక బాధ్యత, అధికారం తమకు లేకుండా పోతే ఇక తాము చేసేది ఏముంటుందన్న ప్రశ్నలు పాలకవర్గాల నేతలు లేవనెత్తుతున్నారు. ప్రస్తుతం వైసీపీ అధిక శాతం మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో అధికారంలో ఉంది. రేపు టీడీపీ వాటిని కైవసం చేసుకుంటే అప్పుడు కూడా ఇదే విధానం పాటిస్తే తమకు ఇక, ప్రాధన్యత లేకుండా పోతుందన్న చర్చ తెరమీదకి వచ్చింది. ఇప్పటికే అధికశాతం కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ప్రతిపక్షం పార్టీ వైసీపీ వర్గాలు అధికారపార్టీ కి జై కొట్టడం, కూటమి నేతలు మేయర్లు, చైర్మన్లుగా ఎన్నుకోవడం జరిగింది, జరుగుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం పురపాలక సంఘాలకు, కార్పొరేషన్లకు వస్తున్న కొన్ని ఆదాయ వనరులను ఖర్చు చేసే అధికారం అధికారులకు అప్పగించడానికి నిర్ణయం తీసుకోనున్నట్టు వార్తలు గుప్పుమనడంతో అధికారపక్షంలోని కార్పొరేన్, మున్సిపాలిటీ పాలకవర్గ నేతల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ప్రభుత్వం ఇదే నిర్ణయం తీసుకుంటే దిగువస్థాయి నేతల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోక తప్పదన్న వాదనలు వినిపిస్తున్నాయి.

## మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



**చీపురుపల్లి ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ :** గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి ఆలయంలో భక్తుల సౌకర్యం కోసం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఆదివారం ప్రారంభించారు. శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయం నందు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మజ్జిక చలివేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గద్దె బాబురావు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ ప్రతి ఆదివారం మజ్జిగ చలివేంద్రం, ప్రతి రోజు మంచి నీటి చలివేంద్రం నిర్వహించ నున్నామన్నారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులతో పాటు శ్రీకాకుళం, లావేరు రోడ్డు నందు నిరంతరము ప్రయాణిస్తున్న పాదచా రులు, ద్విచక్ర వాహనదారులు ఈ చలివేంద్రాలను ద్వారా దాహార్తి తీర్చు కొని వడ దెబ్బకు గురికాకుండా ఉపశమనం పొందాలన్నారు. ఈ కార్యక్రమములో ఆలయ ఈవో బి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.






## జర్నలిస్టుల సంక్షేమానికి ఏపీయూడబ్ల్యూజే కృషి

రావికమతం ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ : జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక సంఘం ఏపీయూడబ్ల్యూజే మాత్రమేనని అనకాపల్లి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జోగి నాయుడు చంద్రరావులు స్పష్టం చేశారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మాడుగుల ప్రెస్ క్లబ్ సమావేశానికి వీరు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు అక్రమంగా ఇచ్చిన జీవో ను తమ సంఘ నాయకులు పోరాడి రద్దు చేయించారని తెలిపారు అలాగే వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ మంజూరులో గత ప్రభుత్వం విధించిన షరతులు రద్దుచేసి పనిచేసే ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ మంజూరు చేయాలని ఇప్పటికే ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపేమన్నారు. అక్రిడేషన్ మంజూరుకు సవరించిన జీవో త్వరలోనే విడుదల కానున్నదన్నారు. ఈ సందర్భంగా మాడుగుల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లపు చిన సత్యనారాయణ మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన వర్కింగ్ జర్నలిస్టులకు ప్రత్యేక పింఛను మంజూరు చేసే విధంగా ప్రభుత్వంపై ఏపీయూడబ్ల్యూజే ఒత్తిడి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఎస్ రామకోటి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రాంబాబు జిల్లా ఉపాధ్యక్షులు రోబ్బ శీను, మాడుగుల ప్రెస్ క్లబ్ కార్యదర్శి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరం విజయవంతం



రావికమతం ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరం విజయవంతమైంది సుమారు 500 మందికి పైగా రోగులు శిబిరానికి తరలివచ్చారు. ఆరులవ హెచ్ ఎస్ సి జి క్యాన్సర్ ఆసుపత్రి, సంజీవిని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, కృష్ణ ఐ కేర్ సెంటర్, రేడియేన్సల్ హెల్త్ కేర్, ఫెర్టిలిటీ 9 ఆసుపత్రికి చెందిన వైద్యులు శిబిరానికి తరలివచ్చిన రోగులకు వైద్య సహాయం అందజేశారు. కంటి సమంత రోగులు 35 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. వీరికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేస్తామని వైద్యులు తెలిపారు. గ్రామానికి చెందిన పులగాయల సత్యనారాయణ, పులగయాల సత్తిబాబు, స్టార్ హోమ్ లోన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించారు. రావికమతం సూపర్ సర్పంచ్ గెంజి మోదీనాయుడు, గొంప ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ , వేపాడ శ్రీను, గెంజి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీలో కి పలువురు చేరిక



మేజర్ న్యూస్ వి మాడుగుల వి మాడుగుల మండల కేంద్రంలో మాడుగుల శాసన సభ్యులు బండారు సత్య నారాయణమూర్తి సమక్షంలో పలువురు కార్యకర్తలు నాయకులు మాడుగుల టౌను శంకరం పంచాయతీ ఎం కోటపాడు పంచాయతీ నుండి సుమారుగా 100 మంది టిడిపి పార్టీలోకి తీర్థం పుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ పార్టీ కీ కష్టపడి పని చేయాలని పనిచేసిన ప్రతి కార్యకర్తకి తగిన గుర్తింపు ఉంటాదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షులు రంజిత్ వర్మ క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్ వమ్మలి మాజీ సర్పంచ్ సన్యాసిరావు తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు

# కోటవురట్ల కైలాసపట్నంలో బాణసంచా కర్మాగారంలో పేలుడు...8మంది మృతి

**మరో 8 మందికి తీవ్ర గాయాలు**
**పూర్తిస్థాయి విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ విజయకృష్ణ**
**సంఘటన స్థలాన్ని పరిశీలించిన హోమ్ మినిస్టర్ అనిత, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ తదితరులు**



అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ జిల్లాలో ఘోర ప్రమాదం సంభవించింది. ఆదివారం కావడంతో బాణాసంచా తయారీ కేంద్రంలో తక్కువమంది సిబ్బంది హాజరు కావడంతో కొంతవరకు ప్రమాదం తీవ్రతలు క్షతగాత్రుల సంఖ్య తగ్గింది.కోటవురట్ల మండలం కైలాసపట్నంలో బాణసంచా తయారీ కర్మాగా రంలో పేలుడు కారణంగా 8 మంది మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో 8మందికి తీవ్ర గాయాలు కాగా, వారిని నర్సీపట్నం ప్రభుత్వాసుపత్రికి, విశాఖపట్నం కెజిహెచ్ ఆసుపత్రికి తరలించారు. ఇంకా ప్రమాదంలో ఎంతమంది చిక్కుకున్నారని విషయాలు తెలియాల్సి ఉంది. బాధితులు ల్లో ఎక్కువమంది సామర్లకోటకు చెందినవారిగా గుర్తించారు. ప్రమాద తీవ్రత గురించి తెలుసుకున్న హోమ్ మినిస్టర్ అనిత అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ఎస్పీ తుహీర్ సిన్హా తదితరులతో పాటు డివిజన్ మండల స్థాయి పోలీసులు, అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయ చర్యలు ప్రారంభించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సంఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన వారు అంటున్నారు. ఈ మధ్యాహ్నం జరిగిన పేలుడుతో పరిసర ప్రాంతాల వారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పేలుడు ధాటికి పలు నిర్మాణాలు నేలమట్టం అయ్యాయి. కాక మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం 15 లక్షల రూపాయల నష్టపరిహారం ప్రకటించింది అలాగే బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు ఆదేశాలు జారీ చేసింది ప్రమాద సంఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య ప్రసాద్, కార్మిక శాఖ మంత్రి సుభాష్ ,వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు తదితరులు మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు గాయపడిన వారిని ప్రభుత్వం పూర్తిగా ఆదుకుంటుందని ప్రకటించారు.

## క్షతగాత్రుల ప్రాణాలు కాపాడుకుంటాం
### ఎంపీ సీఎం రమేష్

అనకాపల్లి ప్రతినిధి ,ఏప్రిల్ 13, మేజర్ న్యూస్:

కైలాసపట్నం పేలుడు ఘటనలో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను హోం మంత్రి అనిత జిల్లా ఉన్నతాధికారులతో కలిసి రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీ.ఎం రమేష్ పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబాలకు క్షతగాత్రులకు దైర్యం చెప్పి ప్రభుత్వం అన్ని విధాలగా ఆదుకుంటుంది అని భరోసా కల్పించారు.మార్చురి వద్ద మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చిన అనంతరం మిగిలిన మృతదేహాలకు సంబంధించిన పోస్టుమార్టం వేగవంతం చేయాలని డాక్టర్లకి సూచించారు.మెరుగైన వైద్యం కోసం కేజీహేచ్ కు తరలించిన క్షతగాత్రులకు సంబంధించిన పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు వైద్యాధికారులతో చర్చిస్తున్నట్లు ఎలాగైనా సరే క్షతగాత్రులను కాపాడుకుంటాం అని తెలియజేశారు.

## కేజీబీవీ స్కూల్స్ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు

**రాష్ట్రంలోని అన్ని కేజీబీవీ స్కూళ్లలో కశింకోట మొదటి స్థానం.**



అనకాపల్లి, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్: జిల్లాలోని కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు) విద్యార్థులు 2025 ఇంటర్మీడియట్ ఫలితాలలో అద్భుత ప్రదర్శనతో తమ ప్రతిభను నిరూపించారని ఎక్స్ అఫిషియో ప్రాజెక్టు కో - ఆర్డినేటర్ సర్వ శిక్ష అభియాన్ అనకాపల్లి జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారిగిడ్డి అప్పారావు నాయుడు అన్నారు. ఈ సందర్భంగా శత శాతం ఉత్తీర్ణత సాధించిన కేజీబీవీ వార్ని ఆదివారం ఒక ప్రకటనలో అభినందించారు. ఇంటర్ 1వ సంవత్సరం మొత్తం 629 మంది విద్యార్థులలో 543 మంది ఉత్తీర్ణత సాధించి 86% ఉత్తీర్ణత రేటు నమోదు చేశారన్నారు. ఇంటర్ 2వ సంవత్సరం మొత్తం 572 మంది విద్యార్థులలో 520 మంది ఉత్తీర్ణత సాధించి 91% ఉత్తీర్ణత రేటుతో అద్భుత విజయాన్ని నమోదు చేశారన్నారు. అందులో 50 మంది విద్యార్థులు 900 మార్కులు పైగా సాధించడం విశేషమని కొనియాడారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం 11% మెరుగైన ఫలితాలు సాధించారన్నారు. కశింకోట కేజీబీవీ స్కూల్ విద్యార్థిని కె.రాజులమ్మ ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో 983 మార్కులతో రాష్ట్రంలోని అన్ని కేజీబీవీ స్కూళ్లలో మొదటి స్థానం సాధించడం గొప్ప ఘనత అని అన్నారు. ఈ సందర్భంగాకె. రాజులమ్మ సన్షైన్ స్టార్స్ అవార్డు కోసం ఎంపిక చేయబడిందన్నారు. ఈ నెల 15వ తేదీన విజయవాడలో రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డును అందుకోనుందని, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందిస్తూ, వారి కృషిని ప్రశంసించారన్నారు.

## మాజీ ఉపముఖ్యమంత్రి బూడిని కలిసిన పరవాడ నాయకులు



పరవాడ ఏప్రిల్ 30 మేజర్ న్యూస్ వైయస్సార్ పార్టీ రాష్ట్ర పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యునిగా నియమితులైన మాజీ ఉప ముఖ్యమంత్రి జిల్లా వైసీపీ అధ్యక్షులు బూడి ముత్యాల నాయుడు ను ఆదివారం పరవాడ మండల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తారువ గ్రామంలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యునిగా నియమితులైన రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి ,మరియు అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షులు బూడి ముత్యాలనాయుడుని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర సి ఈ సి సభ్యులు పైలా శ్రీనివాసరావు ,పరవాడ జెడ్పిటిసి సభ్యులు మరియు జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు పైలా సన్యాసి రాజు,పరవాడ వైస్ ఎంపీపీ,జిల్లా వైసీపీ కార్యదర్శి బంధం నాగేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు,పరవాడ మండల వైసీపీ అధ్యక్షుడు కోన రామారావు,గెంజి సురేష్ తదితరులు. ఈ సందర్భంగా ముత్యాలనాయుడు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా వైసీపీ కమిటీ లో నూతనంగా నియమితులైన పి ఎస్ రాజుని శాలువాతో సత్కరించి సన్మానం చేశారు .మరియు పార్టీకోసం కష్టపడి పనిచేయాలని,వైసీపీ పార్టీ లో కష్టపడి పనిచేసే కార్యకర్తలను గుర్తించి పార్టీ బలోపేతం కోసం కష్టించి పనిచేయాలని సూచించారు.

## యువతకు ఆదర్శంగా ఎస్ఐ తారకేశ్వరరావు...



గొలుగొండ ఏప్రిల్ 13 మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలో ఏ ఎల్ పురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వై తారకేశ్వరరావు ఈమధ్య పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థి విద్యార్థినిలకు ఎస్ఐ తారకేశ్వరావు చొరవతో ఏ ఎల్ పురంలో పాలిటెక్నికల్ కోచింగ్ ప్రతిరోజు మూడు .3. గంటలకు ఉత్తమ అధ్యాపకులు చేత ఫ్రీగా కోచింగ్ చెప్పబడుతుంది. పోలీసువారి ఆహ్వానం మేరకు నర్సీపట్నంలో రిషికోచింగ్ సెంటర్ వారుగెస్ట్ ఫ్యాకల్టీగా వచ్చిన వెంకట్ సార్ మ్యాథమెటిక్స్ , మరియు మురళి సార్ల ఆధ్వర్యంలో ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు కేడి పేట కాంప్లెక్స్ ఆపోజిట్ ఎంపీపీ స్కూల్ వద్ద ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ క్లాసులు నిర్వహించినందున అధ్యాపకులకు చిరు సత్కారం చేశారు స్థానిక ఎస్సై తారకేశ్వరరావు పిల్లలు పట్ల వారి భవిష్యత్తుకు చూపిస్తున్న శ్రద్ధకు పిల్లల తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

## మంత్రి కొండపల్లికి నెల్లిమర్ల నాయకుల శుభాకాంక్షలు



**నెల్లిమర్ల, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు నెల్లిమర్ల నియోజకవర్గ టీడీపీ నాయకులు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ నెల్లిమర్ల మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్, విశాఖ నార్త్ టిడిపి పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, నగరపంచాయతీ కౌన్సిలర్ అవనాపు సత్యనారాయణ తదితరులు విజయనగరంలోని శ్రీ పైడితల్లమ్మ ఆలయంలో మంత్రిని కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో తంగుడుబిల్లి ఎంపీటీసీ సభ్యుడు చందక చిన్నం నాయుడు, నాయకులు బైరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, పంచాది కిరణ్, గురాన చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## జన సైనికుల ఆధ్వర్యంలో మజ్జిగ, ఖర్భుజా పంపిణీ



**నెల్లిమర్ల, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల నగర పంచాయతీకి చెందిన జనసైనికుల ఆధ్వర్యంలో ఆదివారం మజ్జిగ, ఖర్భుజా ముక్కలు పంపిణీ చేశారు. ఆ పార్టీ పట్టణ నాయకుడు రవ్వా నాని, జనసైనికుడు పల్లి వినోద్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ప్రముఖ న్యాయవాది, జనసేన పార్టీ నాయకుడు అప్పికొండ రవికుమార్ ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన రహదారిలో ప్రయాణీకులకు మజ్జిగ, ఖర్భుజా అందజేశారు. అలాగే కేకు కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జనసైనికులు సిరుగుడి వాసు, పైడి శ్రీను, బ్లడ్ బ్యాంక్ రవి, జ్యోతికుమార్, ఆవాల పూడిరాజు, అదపాక చిన్న, వంగ కన్నారావు, పలిశెట్టి నాగరాజు, పలణి కుమార్, వెంకట్రావు, రాజశేఖర్, దినకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



**పూసపాటిరేగ, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్:** మండలంలోని పూసపాటిపాలెం గ్రామంలో విజయనగరం క్వీన్ ఎన్నారై ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం ఆదివారం జరిగింది. ఈ శిబిరాన్ని సర్పంచ్ రౌతు స్వామి నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ప్రముఖ వైద్య నిపుణులు రమేష్, కిరణ్ కుమార్ పర్యవేక్షణలో రోగులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. గుండె సంబంధిత వ్యాధులతో పాటు శ్వాస కోస, నరాల సంబంధిత వ్యాధులతో గైనిక్ బీపీ, చక్కెర వంటి సాధారణ వ్యాధులకు కూడా ఆరోగ్య తనిఖీలను నిర్వహించారు. మొత్తం ఆరోగ్య శిబిరానికి 120 మంది వరకు పరీక్షలు చేయించుకోగా ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న రాజాం ఎమ్మెల్యే కొండ్రు



**తెర్లాం ఏప్రిల్ 13 మేజర్ న్యూస్:** రాజాం పట్టణానికి దరిలో ఉన్న వస్త్రపురి కాలనీలో జరిగిన వివాహ వేడుకల్లో మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే కొండ్రు మురళీ మోహన రావు హాజరయ్యారు. ఆదివారం తెర్లాం రెవెన్యూ విఆర్ఓల సంఘ కన్వీనర్ సువ్వాడ నరసింహా నాయుడు తమ దగ్గర బంధువు వివాహానికి ఎమ్మెల్యే మురళి మోహన్ రావు హాజరయ్యారు ఈ సందర్భంగా సువ్వాడ నరసింహా నాయుడు పలు రకాల రెవెన్యూ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే ఆ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అక్కడ ఉన్న వీఆర్వోలు సిబ్బంది అందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు రెవెన్యూ ఉద్యోగులు ప్రజాప్రతినిధులు బంధువులు స్నేహితులు అభిమానులు పాల్గొన్నారు.

## వృత్తి విద్యా కోర్సులతో ఉపాధి అవకాశాలు



**కొత్తవలస ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ :** వృత్తి విద్యా కోర్సులతో ఉపాధి అవకాశాలు లభిస్తాయని కెజీబివి పాఠశాల ప్రిన్సిపాల్ కె.విజయకుమారి అన్నారు. గతపది రోజుల నుండి సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటెర్న్షిప్ ప్రొగ్రాం ద్వారా కెజిబివి పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థినిలు ఫుడ్ ప్రాసెసింగ్‌లో శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినిలకు భవిష్యత్తులో వృత్తి విద్యా కోర్స్ ప్రయోజనాల గురించి తెలియజేశారు. వృత్తి విద్యా కోర్స్ నేర్చుకోవడం వలన స్వయం ఉపాధి పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనీ బాలి వసంతలక్ష్మి పాల్గొన్నారు.




## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే

# కఠిన చర్యలు: ఎస్పీ జిందల్

**విజయనగరం క్రైమ్, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లాలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ గారు ఏప్రిల్ 13న మందుబాబులను హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మందుబాబులపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టేందుకుగాను జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, న్యూసెన్సు చేస్తూ, ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై దాడులు చేయాలని, వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 12న స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా లే-అవుట్లు, గ్రామ శివారు ప్రాంతాల్లోను, నగర



శివారు ప్రాంతాల్లోను, బహిరంగంగా మద్యం సేవించిన వారిపై పోలీసు అధికారులు, సిబ్బంది డ్రోన్స్ తో దాడులు నిర్వహించి, ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న 207మంది మందుబాబులపై కేసులు నమోదు చేసారు. వాహన తనిఖీలు చేపట్టిన పోలీసు అధికారులు, సిబ్బంది రహదారి భద్రత నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులకు ఈ-చలానాలను విధించారని జిల్లా ఎస్పీ తెలిపారు. అదే విధంగా మద్యం సేవించి, వాహనాలు నడిపిన వాహనదారులపై మరో 22 కేసులు నమోదు చేసారు. జనవరి 1 నుండి ఇప్పటి వరకు మద్యం సేవించి, వాహనాలు నడిపిన వారిపై 1814కేసులు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై 6,275 కేసులు నమోదు చేసామని జిల్లా ఎస్పీ తెలిపారు. మద్యం సేవించి, పట్టుబడిన మందుబాబులకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దని, ప్రజాశాంతికి భంగం కలిగించవద్దని సంబంధిత పోలీసు అధికారులు కౌన్సిలింగు నిర్వహించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

## మూగ,చెవిటి, బ్లైండ్ విద్యార్థుల మధ్యలో మంత్రి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు

**విజయనగరం బ్యూరో, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్:** రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ, ఎన్ఆర్ఐ సాధికారత మరియు సంబంధాలు శాఖల మంత్రి వర్యులు కొండపల్లి శ్రీనివాస్ విజయనగరం ఫూల్ బాగ్ కాలని దగ్గర గల మూగ, చెవిటి మరియు బ్లైండ్ పాఠశాలలను సందర్శించారు. మంత్రివర్యుల పుట్టినరోజు సందర్భంగా మూగ,చెవిటి మరియు బ్లైండ్ విద్యార్థుల మధ్యలో సతీసమేతంగా పాల్గొని కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఆనందంగా జరుపుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు స్వయం గా అల్పాహారం వడ్డించి వారితో సహ పంక్తి అల్పాహారం తీసుకున్నారు. నంతరం బధిరుల పాఠశాల



ఆవరణలో తన పుట్టినరోజు జ్ఞాపకం గా మొక్కను నాటారు. అంధుల పాఠశాల ఆవరణ లో కిచెన్ గార్డెన్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ చిన్నారుల మధ్య పుట్టినరోజు జరుపుకోవడం చాలా ఆనందదాయకమని పేర్కొన్నారు. అలాగే జిల్లా లో అందరి ఆదరాభిమానాలతో సేవ చేయడానికి అవకాశంకల్పించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలని తెలిపారు . ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖాధికారి మాణిక్యం నాయుడు, సర్వశిక్ష ఏపీసీ రామారావు, బధిరుల ప్రిన్సిపాల్ జే దయానంద్,అంధుల పాఠశాల ప్రిన్సిపాల్ కే మహేశ్వర రెడ్డి , అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ఎం రాంబాబు పాల్గొన్నారు.




# సాంఘిక శాస్త్ర సిలబస్ భారం తగ్గించాలి

**సాంఘిక శాస్త్ర ఫోరమ్ జిల్లా కమిటీ వినతి**



నరసన్నపేట ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ :సాంఘిక శాస్త్ర సిలబస్ భారం తగ్గించాలని లేనట్లయితే విద్యార్థుల సంఖ్య తో సంబంధం లేకుండా ప్రతి పాఠశాలకు రెండేసి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ పోస్టులు కేటాయించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ తరపున జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.తిరుమల చైతన్య కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఫోరమ్ జిల్లా నాయకులు బాదాన రాజు, మక్కా శ్రీనివాస రావు, ఎల్.గుణ శేఖర్, సి.హెచ్.సుబ్బలక్ష్మి మాట్లాడుతూ 8,9,10 తరగతులలో సాంఘిక శాస్త్రం లో సిలబస్ భారం, విషయ భారత్వం అధికంగా ఉండడం విద్యార్థులకు పెను భారంగా ఉందని అన్నారు. ఒక సగటు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు పదిహేను పాఠ్యపుస్తకాలు బోధించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు జిల్లా విద్యా శాఖాధికారి దృష్టికి తెచ్చారు. విద్యార్థుల మానసిక స్థాయిని దృష్టిలో పెట్టుకొని సాంఘిక శాస్త్ర పాఠ్య పుస్తకాలను పునఃపరిశీలించి అసంబద్ధ విషయాంశాలు తొలగించి సిలబస్ భారం తగ్గించాలని వారు కోరారు. సిలబస్ భారం తగ్గించడానికి అవకాశం లేని సందర్భంలో భూగోళ, అర్థ శాస్త్రాల బోధనకు ఒక ఉపాధ్యాయుడు, చరిత్ర, పౌరశాస్త్రాల బోధనకు మరొక ఉపాధ్యాయుడు చొప్పున ప్రతి పాఠశాలకు రెండేసి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ పోస్టులు కేటాయించాలని వారు కోరారు. అన్ని విషయాలు సావధానంగా విన్న జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.తిరుమల చైతన్య సానుకూలంగా స్పందిస్తూ ఈ న్యాయబద్ధమైన వినతిని ప్రభుత్వం,ఎస్.ఇ ఆర్.టి అధికారుల దృష్టిలో పెట్టి సత్వర పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా విద్యాశాఖాధికారి ని కలిసిన వారిలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాదాన రాజు, జిల్లా ఆర్గనైజింగ్ కన్వీనర్ మక్కా శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.గుణశేఖర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సి.హెచ్.సుబ్బలక్ష్మి, జిల్లా సాంకేతిక కమిటీ కన్వీనర్ కె.సంతోష్ కుమార్ ఉన్నారు.లి



## శాఖాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం

### శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పిరమిడ్ సొసైటీస్ ఆధ్వర్యంలో నగరంలో శాకాహార ర్యాలీ

శ్రీకాకుళం, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్:శాకాహారంతో నేశాకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండొచ్చని, ఆయుష్షు పెంచుకోవచ్చని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శాంతి, సహనాలు శాకాహారంతోనే సాధ్యమని, అన్ని మతాలు బోధించేది అహింసా మార్గమేనని తెలిపారు. పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూవ్‌మెంట్, ఎస్ ఎస్ ఆర్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో మెగా శాకాహార ర్యాలీని ఆదివారం ప్రారంభించారు. జిల్లావ్యాప్తంగా శాకాహారులు భారీగా తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఉన్నత వ్యక్తిత్వ వికాసానికి శాకాహారం ఎంతో దోహదపడుతుందన్నారు. హింసా చోడో.. హంసా పకడో సిద్ధాంతం భారత దేశాన్ని అహింసాయుత దేశంగా మార్చడానికి బ్రహ్మర్షి పత్రిజీ నేతృత్వంలో పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు. నేటి సమాజానికి కావాల్సింది సంహారం కాదని, సంస్కరణ అని పేర్కొన్నారు. శాకాహారం తీసుకోండి.. ఎక్కువ కాలం జీవించండి అని పిలుపునిచ్చారు. శాకాహారం ఆయుష్షను పెంచుతుందన్న ఎమ్మెల్యే కూరగాయల్లో ఫైబర్, పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ శరీరానికి కావాల్సిన మోతాదులో ఉంటాయన్నారు. వెజ్‌టేరియన్ ఫుడ్‌తో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. కూరగాయలు ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ సంస్థ ప్రతినిధులు, శాకాహారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సైకత శిల్పం



ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ ఆమదాలవలస మండలం గాజులకొల్లివలస సంగమేశ్వర కొండ వద్ద సైకత శిల్పి గేదెల హరికృష్ణ ఆదివారం వేసిన సైకత శిల్పం ఆకట్టుకుంటుంది. భారతరత్న రాజ్యాంగ నిర్మాత బహుజనుల స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన రూపాన్ని ఇసుకతో సైకత శిల్పం అందంగా తీర్చిదిద్దాడు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన అంబేద్కర్ కు సైకత నివాళులర్పించారు. ఈ సైకత కథ శిల్పం ఎంతో ఆకట్టుకుంటుంది.

## ఇంటర్మీడియట్ లో సత్తాచాటిన రాంబాబు



కంచిలి ఏప్రిల్ 12కంచిలి మండలం సాలిన పుట్టుగ గ్రామానికి చెందిన డొక్కర రాంబాబు చిన్నతనం నుంచి చదువు పై మక్కువ తో వుండేవాడు .తన చిన్న తనంలో నాన్న ను కొల్పేయాడు.తన తాత గారి ఇంట్లో వుండి 1 వ తరగతి నుంచి 10వ తరగతి చదువుకున్నాడు. ఇంటర్మీడియట్ విశాఖపట్నం లో గల ఒక ప్రైవేటు కళాశాలలో చదవుతూ శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పలితాల్లో 1000 మార్కలకు గాను 983 సాదించి తన చత్తా చాటుకున్నాడు .నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన ఈయన కు గ్రామస్థులు అభినందనలు తెలియజేసారు.

## గోమరణాలపై అసత్య ప్రచారం తగదు

**- కరుణాకరరెడ్డి మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర**

**- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**



శ్రీకాకుళం, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్:

ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా తిరుమల తిరుపతి దేవస్థానంపై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేయడం తగదని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని విశాఖ ఎ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కరుణాకరరెడ్డి మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. 'అదో నల్లరాయి.. దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ గతంలో వెంకటేశ్వరస్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకర్ రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారని చెప్పారు. ప్రజల్లో అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని తెలిపారు. గోశాలలోని ఆవులు వృద్ధాప్యం, డెలివరీ సమయంలో, వ్యాధులతో నెలకు సగటున 10 ఆవుల వరకు మృత్యువాత పడుతుంటాయని ఇవి గత అయిదేళ్ల గణాంకాలు చూస్తే స్పష్టమవుతుందని వివరించారు. కరుణాకరరెడ్డి ప్రెస్ మీట్ లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కాదు, ఎక్కడివో అని.. వాటిని అడ్డుపెట్టుకుని టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. టీటీడీ గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణను సక్రమంగా చూసుకుంటుంటేగోశాలను గత ప్రభుత్వ హయాంతో పోల్చుకుంటే ఇప్పుడు అధునాతన జనన, మరణాల రిజిష్టరును గోసంరక్షణ శాలలో ప్రతిరోజూ క్రమం తప్పకుండా నమోదు చేస్తున్న విషయం తెలిసికూడా దురుద్దేశపూర్వకంగా రిజిస్టరులో నమోదు చేయడం లేదంటూ వ్యవస్థపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. నేను నాస్తికుడినని స్వయంగా కరుణాకరరెడ్డి ప్రకటించుకున్న విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్ గా పనిచేసిన సమయంలో ప్లాస్మా టీవీల కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, టిక్కెట్లు అమ్ముకోవడం, డాలర్లు మాయం చేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడలేదా? అని అన్నారు. కోవిడ్ సమయంలో స్వామి వారి ప్రసాదాలను కూడా దారిమళ్లించి అపచారాలకు పాల్పడిన చరిత్ర కరుణాకరరెడ్డిది కాదా? కరుణాకరరెడ్డి కుమార్తె నీహారెడ్డి పెళ్లిని క్రైస్తవ మత ఆచారాలతో చేసిన మాట వాస్తవం కాదా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కరుణాకరరెడ్డి అవినీతి, అక్రమాలతో టీటీడీ ఖజానాను దారిమళ్ళించి కమిషన్లు కొట్టేశారని, తిరుపతి కొండపై అన్యమత ప్రచారాన్ని ప్రోత్సహించింది, ఏడుకొండలను 5 కొండలుగా మార్చి కుట్ర చేసింది, టీటీడీని కూడా ప్రైవేట్ లిమిటెడ్ గా మార్చే చర్యలకు పాల్పడింది నువ్వు కాదా? అని దుయ్యబట్టారు. చేసిన తప్పుడు పనులకు విధుల దూరం అయిన హరనాథ్ రెడ్డి అనే వ్యక్తి కోసం టీటీడీ పై తప్పుడు ప్రచారాలు చేస్తారా? మత విద్వేషాలు రెచ్చగొడుతున్నందుకు, టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్నందుకు పోలీసులు పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గొండు శంకర్ డిమాండ్ చేశారు.

# ప్రజా ప్రయోజనాల కోసమే కంకర తరలింపు

**తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి.**



పలాస,ఏప్రిల్ 13,మేజర్ న్యూస్.

ప్రజా ప్రయోజనాల కోసమే పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం 19వ వార్డు,సూది కొండ సర్వే నెంబరు 51 లో గల కంకరను తరలించడం జరుగుతుందని ఇందులో ప్రజలు ఎటువంటి అపోహలు పడవద్దు అని పలాస మండల తహశీల్దార్ టి.కళ్యాణ చక్రవర్తి కోరారు.ఈ సందర్భంగా ఆదివారం విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ పట్టణ ప్రజా ప్రతినిదులకు,ప్రజలకు పర్యావరణ ప్రేమికులు ఎటువంటి అపోహలు పడవద్దని,పలాస కాశీబుగ్గ పట్టణ పరిధిలోని పురుషోత్తపురం రెవెన్యూ గ్రామ పరిధిలో గల సర్వే నెంబరు 51 నందు గత ఫిబ్రవరి నెల నందు కేంద్రీయ విద్యాలయం నిర్మాణం కొరకు గుర్తించిన ప్రభుత్వ స్థలము నందు ఉన్న ఆక్రమణలను ప్రజా ప్రయోజనాల నిమిత్తం తొలగించుట జరిగిందని అన్నారు.సదరు ఆక్రమణలు తొలగించిన స్థలములో ఎత్తు, పల్లములు ఉండుట వలన వాటిని సమాంతరంగా చేయుటకు గాను, అడ్డుగా కొండ దిగువున ఉన్న కం కర దిబ్బను తొల గిం చి గుర్తించిన స్థలము మొత్తం ఏకరీతిగా ఉండేటట్టు మరియు కేంద్రీయ విద్యాలయ కమిటి పరిశీలకులకు గుర్తించిన స్థలము వారికి సంతృప్తికరంగా ఉండేటట్టు జిల్లా యంత్రాంగం తగు చర్యలు తీసుకొనే భాగంగా ఆ స్థలం మొత్తం చదును చేయుట జరుగుతుందని ఆయన తెలిపారు.ఎంఐజి లేఔట్ పనులు సుడా తరుపున చేపడుతున్న కాంట్రాక్టరుకు అప్పగించుట జరిగిందని అన్నారు.దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్ వారు గుర్తించిన కేంద్రీయ విద్యాలయ స్థాపన స్థలం నందు సమతలం చేయగా మిగులుగా గుర్తించబడిన కంకరను ఎంఐజి లేఔట్ అభివృద్ధి పనులకు వాడుకొనుటకు అనుమతిస్తూ సదరు అనుమతితో సుడా వారిని ప్రభుత్వ నిభందనల ప్రకారం తరలించిన కంకరకు మైనింగ్ శాఖ వారికి సీనరేజ్ మరియు ఇతర పన్నులు చెల్లించవలసినదిగా తెలుపుచూ ఆ మిగులు కంకరను ఎంఐజి లేఔట్ అభివృద్ధి పనులకు తప్ప మరి ఏ ఇతర అవసరములకు వాడకూడదని ఉత్తర్వులు జారీ చేసియున్నారని, అందులో భాగంగా మాత్రమే గుర్తించిన కంకర దిబ్బను తొలగించడం తప్ప అక్కడ మరి ఏ ఇతర క్వారీ కార్యక్రమాలు జరుగటలేదని అందువలన పలాస కాశీబుగ్గ పట్టణ ప్రజా ప్రతినిదులు, ప్రజలు మరియు పర్యావరణ ప్రేమికులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని పలాస తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి కోరారు.ల

# అడ్డాపుశిల నుండి ఎర్రన్నగుడి రోడ్డు పనులను పూర్తి చేయాలి

పార్వతీపురం, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ : ప్రధాన రహదారులలో మరమ్మతులకు గురైన రోడ్ల పనులను ప్రారంభించి మధ్యలో నిలిపివేయడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రామస్వామి అన్నారు. జిల్లా కమిటీ సభ్యులు పి.రాజశేఖర్ తో కలిసి ఆదివారం గరుగుబిల్లి మండలం అడ్డాపుశిల ప్రధాన రహదారి నుండి తోటపల్లి రిజర్వాయర్, ఉల్లిభద్ర, ఎర్రన్నగుడి జంక్షన్ పై బడి వరకు గల రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కె.రామస్వామి మాట్లాడుతూ అడ్డాపుశిల ప్రధాన రహదారి నుండి ఎర్రన్నగుడి జంక్షన్ పైబడి వరకు రోడ్డు చాలా దారుణంగా ఉన్నాయని, నిర్మాణ పనులు చేపట్టేందుకు పనులు ప్రారంభించి మధ్యలో నిలిపివేయడం అన్యాయమని మండిపడ్డారు. రోడ్లు మరియు భవన నిర్మాణ శాఖ అధికారులు రోడ్ల మరమ్మతులు మరియు కొత్త రోడ్లు నిర్మాణ పనుల కొరకు బూడిద కంకరాళ్లు వేయడంతో దాని ద్వారా వచ్చే దుమ్ము ధూళి వలన పాదచారులకు వాహనదారులకు చాలా ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. వాహనాల వేగం వలన రాళ్లు ఎగురుకుంటూ స్థానిక ప్రయాణికులపై పడే ప్రమాదం గతంలో వాటిలిందని, దానివలన



ఇద్దరు ముగ్గురు గాయాలపాలైనట్టు స్థానిక వ్యాపారస్తులు తెలిపారని అన్నారు. వాహనాల రాకపోకల వలన గాలి దుమ్ము, ధూళి పెరగడంతో ఎదురుగావచ్చే వాహనాలు కనిపించే పరిస్థితి లేదని, దానివలన ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని వివరించారు. కావున వెంటనే ఆర్ అండ్ బి అధికారులు, స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించి రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నాటి వైసిపి ప్రభుత్వ హయంలో రోడ్లు గుంతలుగా తయారవడంతో, అధికారం చేపట్టిన వెంటనే ప్రతీ రోడ్డులను మరమ్మతులు చేపట్టి, సుందరంగా తీర్చిదిద్దుతామని నేటి టిడిపి కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, కానీ దానిని పూర్తిగా విస్మరించిందని వాపోయారు. కావున వెంటనే జిల్లా అధికారులు జిల్లా వ్యాప్తంగా ప్రధాన రహదారుల పై దృష్టి సారించి, బడ్జెట్లో అత్యధిక నిధులను కేటాయించి, రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేపట్టాలని కోరారు. లేకుంటే ఆందోళన చేపడతామని తెలిపారు.

## గృహ నిర్మాణాలకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం



గరుగుబిల్లి, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్: పేదలు నిర్మించుకునే పక్కా గృహాల నిర్మాణముకు సంబంధించి ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందించడం జరుగుతోందని రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు వెల్లడించారు. మండల పరిధిలోని నాగూరు గ్రామంలో ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈమేరకు గృహ నిర్మాణాలు చేపడుతున్న వారికి అదనపు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించ నున్న అదనపు ఆర్థిక సహాయము ను దశలవారీగా సంబం ధిత గృహ నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా జమ చేయడం జరుగుతుందని తెలిపారు. బి సి, ఎస్ సి, ఎస్ టి, గృహ నిర్మాణ లబ్ధి దారుల యొక్క ఇంటి నిర్మాణ దశలను గుర్తించి అదనపు సాయం మంజూరు చేయడం జరుగుతుంద న్నారు.లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సహా యంను వినియోగించుకుని సొంత ఇంటికల సాకారం చేసుకోవాలని కోరారు. ఈమేరకు ప్రభుత్వం విడు దల చేసిన ఉత్తర్వులు ప్రకారం బీసీలకు 50వేలు, ఎస్సీలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు రూపాయ లు, అదనపు ఆర్థిక సహాయమును అందజేస్తున్నట్లు మధుసూదనరావు తెలిపారు. గృహ నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు అదనపు సాయం పెంచడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు కింజరాపు అచ్చం నాయుడు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు గుమ్మడి సంధ్యారాణి, కురుపాం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## రక్తదానంతో ప్రాణదానం



(విజయనగరం టౌన్, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్)

రక్తదానం ప్రాణదానంతో సమానమని , ప్రతి ఒక్కరూ రక్తదానంపై అపోహలు వీడి రక్తదానానికి ముందుకు రావాలని విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్.ఇల్తామాష్ కోరారు. పట్నంలో బీసీ కాలనీలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర లోక్ సత్తా పార్టీ అధ్యక్షుడు బిశెట్టి బాబ్జి పాల్గొని రక్తం శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లాలో వేసవికాలం రక్తం నిల్వలు కొరత కారణంగా తలసేమియా పిల్లలు , గర్భిణి స్త్రీల కొరకు ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్.ఇల్తామాష్ తెలిపారు . ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిశెట్టి బాబ్జి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం తో సమానం అని, ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలు నిండిన అందరూ కూడా రక్తదానం చేయొచ్చని, తెలియజేశారు, అత్యధిక సార్లు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్త నిల్వలు కొరత జిల్లాలో తీరుస్తున్నారని విజయనగరం యూత్ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు కొనియాడారు. ఈ రక్తదాన శిబిరంలో 30 మంది యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది. రక్తదానం చేయడం వల్ల ముగ్గురు ప్రాణాలు కాపాడొచ్చు అని తెలియజేశారు, రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సేకరించిన రక్త నిల్వలు విజయ బ్లడ్ బ్యాంక్ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ సభ్యులు రాయల్ క్యాబ్స్ శరత్, అశోక్, సాయి కుమార్, ఎన్. రఘు, రాము, పి. రఘు, సాయి ప్రసాద్, వినయ్, విజయ్ కాంత్, కళ్యాణ్, విజయ్, శివ వర్మ, విజయ బ్యాంక్ మేనేజర్ పుణ్యమంతుల శివ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన హర్షవర్ధన్,సాగర్‌లు



గరుగుబిల్లి,ఏప్రిల్ 13,మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో మండల పరిధిలోని గిజబ గ్రామానికి చెందిన గుంట్రెడ్డి హర్షవర్ధన్, మూడడ్ల సాగర్ లు 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించి చక్కని ప్రతిభ కనబరిచారు. గిజబ గ్రామానికి చెందిన హర్షవర్ధన్ సాగర్ లు విశాఖపట్నంలోని ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నారు. ఈమేరకు ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో గుంట్రెడ్డి హర్షవర్ధన్, మూడడ్ల సాగర్ లు 464 మార్కులు సాధించడం పట్ల కళాశాల సిబ్బందితోపాటు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చక్కని ప్రతిభ కనబరిచిన హర్షవర్ధన్, సాగర్ లను గ్రామపంచాయతీ సర్పంచ్ మండల భాగ్యలక్ష్మి, మాజీ ఎంపిటిసి సభ్యులు మండల శంకరరావు, మరడాన గౌరీశంకర్రావు, తదితరులు అభినందించారు.

## వైసీపీ రాజకీయ సలహా కమిటీలో 'బెల్లాన'కు ఛాన్స్



చీపురుపల్లి ఏప్రిల్ 13 మేజర్ న్యూస్: విజయనగరం మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ కు వైసీపీ రాష్ట్ర పార్టీలో రాజకీయ సలహాదారుగా స్థానం లభించింది. రాష్ట్ర వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై. యస్. జగన్మోహన్ రెడ్డి పార్టీ రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు గా నియమించిన సందర్భంగా బెల్లాన చంద్రశేఖర్ ను స్థానిక వైసీపీ నాయకులు కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి దుస్సాలువా కప్పి శుభాకంక్షాలు తెలిపారు. ఆయన్ని కలిసిన వారిలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మండల అధ్యక్షుడు మీసాల వరహాల నాయుడు, పతివాడ రాజారావు, రఘుమండ త్రినాథ్, దాలయ్య, గిరిడి రామదాసు, స్కూల్ చైర్మన్ గవిడి సురేష్, క్రోతు ప్రసాద్, తమ్మిన శేఖర్, బూరాడ మహేష్, తలచిట్ల రాము, జెమిని అప్పారావు, ప్రభాత్ కుమార్, పొంద్రంకి వాసుదేవ రావు, మంగళగిరి యగ్నేష్, నాగచైతన్య, వెంకీ, సత్యం తదితరులు ఉన్నారు.

## ఆర్‌కే కాలేజీ ప్రభంజనం

**ఫస్ట్ బైపీసీలో 435 స్టేట్ సెకండ్ మార్కులు**
**ఫస్ట్ ఎంపీసీలో 464 స్టేట్ థర్డ్ మార్కులు**
**సెకండ్ ఎంపీసీలో పార్వతీపురం టౌన్ ఫస్ట్ 985 మార్కులు**
**విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్, జాయింట్ డైరెక్టర్లు**



సీతానగరం/ పార్వతీపురం,ఏప్రిల్ 13 మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్ బోర్డు శనివారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు ఫస్ట్ బైపిసి లో స్టేట్ సెకండ్, ఫస్ట్ ఎంపీసీలో స్టేట్ థర్డ్ మార్కులు సాధించినట్లు పార్వతీపురం పట్టణానికి చెందిన ఆర్కే జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.భూపాల్ తెలిపారు. శనివారం ఆయన తమ కళాశాలలో విలేకరులతో మాట్లాడుతూ తమ ఆర్కె జూనియర్ కళాశాలలో ఫస్ట్ బైపీసీలో చదువుతున్న వసంతాడ చాందిని ( పార్వతీపురం, వివేకానంద కాలనీ ), అనే విద్యార్థిని 440 మార్కులు గాను 435 స్టేట్ సెకండ్ మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే ఫస్ట్ ఎంపీసీ చదువుతున్న గెంబలి దీప్తి ( లక్ష్మీపురం, జియ్యమ్మవలస మండలం ) 470 మార్కులకు గాను 464 స్టేట్ థర్డ్ మార్కులు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. సెకండ్ ఎంపీసీ చదువుతున్న బల్లా దీపిక ( అప్పయ్యపేట, సీతానగరం మండలం) 1000 మార్కులకు గాను 985 పార్వతీపురం టౌన్ ఫస్ట్ మార్కులు సాధించినట్లు తెలిపారు. ఆది నుండి తమ కళాశాల విద్యార్థులు స్టేట్, జిల్లా, పట్టణ స్థాయిలో అత్యధిక మార్కులు సాధిస్తున్నారన్నారు. అలాగే ఫస్ట్ ఎంపీసీలో 45 మంది విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించారన్నారు. ఫస్ట్ బైపిసి లో ఆరుగురు విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించారన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, ఫలితాలకు కారకులైన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ఆర్కే జనహిత విద్యాసంస్థల కరెస్పాండెంట్ పూదు రామకృష్ణ, జాయింట్ డైరెక్టర్ పూదు ఆశ అభినందించారు. విజయం సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం అభినందించింది. భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# తప్పుడు ప్రచారం తగదు: ఎమ్మెల్యే జగదీశ్వరి

**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 13 మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం హయాంలో కురుపాం నియోజకవర్గంలో తాను చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక వైసిపి నాయకులు, మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్పశ్రీవాణి తప్పుడు ప్రచారం చేయడం, ప్రశాంతమైన వాతావరణంలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే చర్యలు తప్పవని ప్రభుత్వం విప్, కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి హెచ్చరించారు. ఆదివారం ఆమె గుమ్మలక్ష్మీపురం తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రచారమాధ్యమాల్లో తప్పుడు పోస్టింగ్లు పెడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. కోట్లాది రూపాయలతో ఉన్న ఆస్తులు నావని చెప్పి ఇంత తప్పుడు ప్రచారం ఏమిటని అన్నారు. నేతేటి చంటి(ఈశ్వరరావు) అనే వ్యక్తి మీ మనిషి కాదా? వైసిపి కాదా, వైసిపి పెంచి పోషించిన మనిషి జనసేనలోకి వస్తే అది చూసి ఓర్వలేక అవాస్తవం మాట్లాడడం తగదన్నారు. పదేళ్ల పాటు ప్రజలు అవకాశం ఇస్తే అంత కక్ష సాధింపుతోనే పని చేశారు తప్ప ఎక్కడ కూడా అభివృద్ధి జరగలేదన్నారు. నియోజకవర్గంలో గిరిజనులకు మీరు ఏ విధమైన అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. కనీసం మేడ దిగక ప్రజలను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఇప్పుడు తీరా వచ్చి కళ్ల బోల్లి మాటలు చెప్పి మొసలీ కన్నీరు పెడితే ప్రజలు నవ్వరా అన్నారు. మీ పెరట్లో ఉన్న వ్యక్తి ఇద్దరు విద్యార్థినిలపై మానభంగం చేస్తే మీరు అతనిని కాపాడడానికి ఎంతగానో



ప్రయత్నించారో మీకు తెలియదా అన్నారు.కురుపాం జ్యోతిరావు పూలే పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు పాముకాటుతో చనిపోతే తల్లిదండ్రులు కలిసి ధర్నా చేస్తే తల్లిదండ్రులను బెదిరించలేదా అన్నారు. కోట్లాది రూపాయలు ఇసుక గ్రీన్ ట్రిబ్యునల్ కాదని చెప్పినప్పటికీ మీరు అక్రమంగా తరలించడం వాస్తవం కాదా అన్నారు. అభివృద్ధిపై ప్రశ్నించిన వ్యక్తులపై కేసులు పెట్టారని అన్నారు. ఉద్యోగలను ఇబ్బందులకు గురి చేస్తారన్నారు. ఎన్నికలకు ముందు నా భర్త నాతో ఉన్నారని చెప్పి ఓటమి భయంతో సస్పెండ్ చేయించడం వాస్తవం కాదా అన్నారు. ఇవన్నీ మీరు చేసి ఎలా మర్చిపోయి మాట్లాడతారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. మీరు పదేళ్లలో వేయని రోడ్లు 11 నెలల్లో వేసి చూపించామని, అలా ఒకసారి వెళ్లి చూసి రండి అంటూ పేర్కొన్నారు. తోటపల్లి అదనపు ఆయకట్టు 164 జిఒ ను మాజీ ఎమ్మెల్సీ విజయరామరాజు తీసుకువస్తే మీరు రద్దు చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో పూర్ణపాడు, లాభేసు వంతెన పూర్తి చేస్తామని, కుంకి ఏనుగులను తీసుకువచ్చి ఈ ప్రాంతం నుంచి అడవి ఏనుగులను తరలించి ప్రజలకు రక్షణ కల్పిస్తామని చెప్పారు.

మాజీ డిప్యూటీ సీఎం పుష్ప శ్రీవాణి నాకేమీ తెలియదు అంటుంది. అవును నాకు దోచుకోవడం తెలియదు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి పాలన మాత్రమే నాకు తెలుసు అన్నారు. ప్రశాంతంగా ఉన్న గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీలో ప్రెస్ మీట్ లు పెట్టి రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి కడ్రక మల్లేశ్వరరావు, కురుపాం మార్కెట్ కమిటీ చైర్మన్ కడ్రక కళావతి, టిడిపి నాయకులు కోల రంజిత్ కుమార్, శేఖర్ పాత్రుడు, అక్కేన మధు, మండంగి భూషణ, బిజెపి నాయకులు నిమ్మక సింహాచలం, అప్పలస్వామి తదితరులు ఉన్నారు.

## వసతి చాలక వైద్యానికి ఆగ చాట్లు

### శిధిలావస్థలో ఆరిక తోట పశువైద్యశాల భవనం




**రామభద్రపురం, ఏప్రిల్ 13,మేజర్ న్యూస్:** మండలంలోనిఆరిక తోట పశు వైద్యశాల శిధిల వ్యవస్థ చేరడంతో పాడి రైతులు భయ్యాఆందోళన చెందుతున్నారు ఆరు గ్రామాలకు చెందిన పాడి రైతులు తమ పశువులను ఇక్కడికే పశు వైద్యం కోసం తీసుకువస్తుంటారు బ్రిటిష్ పాలకుల కాలంలో చిన్న చిన్న గదులునిర్మించడంతో ప్రస్తుతం వసతి సరిపోవటం లేకపోవడంతో దీంతో వైద్య సేవలు తప్పడం లేదు ప్రస్తుతం అందుబాటులో ఉన్న చిన్న చిన్న గదులు తోనే నెట్టుకు వస్తున్నారు జగన్నాధపురం నరసాపురం రూంపల్లి వలస నాయుడు వలస దత్తి రాజేరుమండలంలోని చోదత వలస కు చెందిన పాడి రైతులకు సంబంధించిన పశువులకు సేవలు అందుతున్నాయి ప్రధానంగా స్టోర్ స్టాప్ రూములకు పాడి రైతులకు వెయింటింగ్ హాలు లేకపోవడంతో సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు పశు వైద్య కేంద్రంలో సమస్యలు పరిష్కరించాలని దశబ్దల కాలంగా జిల్లా పశు వైద్యాధికారికి విన్నవించిన ఫలితం లేకపోవడంతో ఆరిక తోట గ్రామానికి చెందినపాడి రైతులు కూనిచేట్టి భాస్కరరావుకనూక నాయుడు తదితరులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు పశువులు వైద్యానికి తీసుకు వస్తున్న కనీసం సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని వాపోయారు కాగా ఆసుపత్రి భవనాల నిర్మాణానికి ప్రతిపాదన పంపించమని పశు వైద్యాధికారి సురేష్ తెలిపారు.

## ఘనంగా మజ్జి గౌరమ్మ ఉత్సవాలు



**బొబ్బిలిరూరల్,ఏప్రిల్13: మేజర్ న్యూస్:** బొబ్బిలి నెయ్యల వీధి యాత వీధి జంక్షన్లో కొలువైయున్న శ్రీశ్రీశ్రీ మజ్జి గౌరమ్మ తల్లి ఆలయంలో అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలు ఆదివారం ఆదివారం ఉదయం 6 గంటల నుండి అర్చక స్వాములు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రారంభం అయ్యాయి. వేకువ జామునే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా మహిళలు అమ్మవారి ఘటాలతో పాల్గొన్నారు. భక్తుల కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

## ఘనంగా మ్రాని కొమ్మల ఆదివారం

### ఫాదర్ జోసఫ్ రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**గరుగుబిల్లి, ఏప్రిల్ 13,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఆది వారం మ్రాని కొమ్మల ఆదివారమును ఘనంగా నిర్వహించారు. ఈమేరకు గరుగుబిల్లి విచారణ ఫాదర్ జోసఫ్ రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా మండల కేంద్రంలో సోదరమాల వేసి నటు వంటి విశ్వాసులు, క్రైస్తవ సోదర, సోదరీమణులు పుర ప్రదర్శన కార్య క్రమమును నిర్వహించారు. ఈపుర ప్రదర్శన కార్యక్రమములో గరుగు బిల్లి విచారణ పరిధిలోని తొమ్మిది గ్రామాలకు చెందిన క్రైస్తవ సోదర, సోదరీమణులుతో పాటు, ఉప దేశకులు అరసాడ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలకు రూ. 10వేల ఆర్థిక సాయం



**విశాఖపట్నం, ఏప్రిల్ 13 మేజర్ న్యూస్:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించనున్న అన్నదాన కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ విరాళం అందించారు. ఆశీలమెట్ట పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం ఇరువురికి రూ. 5000 చొప్పున నగదు ను అందజేశారు. 30వ వార్డు తాడి వీధి సచివాలయం అంబేద్కర్ విగ్రహం దగ్గర, అలాగే 34వ వార్డు కొబ్బరి తోటలో సోమవారం జరగనున్న అంబేద్కర్ జయంతి వేడుకలు పురస్కరించుకుని అయా యంగ్ స్టార్స్ సంఘం అధ్యక్షుడు సబ్బవరపు శివ, అంబేద్కర్ యువ సేవా సంఘం అధ్యక్షులు గాలి పార్వతి ల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలకు తన వంతు సాయంగా రూ.10, 000విరాళం అందించామని వాసుపల్లి గణేష్ కుమార్ వెల్లడించారు. భారత రాజ్యాంగం ద్వారా సమానత్వాన్ని, స్వేచ్ఛను అందించిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆశయాలుతో నడిచే ఏకైక పార్టీ వైసిపి మాత్రమే అన్నారు. నాడు ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమానికి పెద్ద పేట వేస్తూ కొట్లాది రూపాయలు అవినీతి రహితంగా పేదలకు చేరవేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. పేదవాడు అభివృద్ధి చెందుతేనే దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పిన అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలు చేసిన ప్రభుత్వం కూడా వైయస్సార్సీపీ నేనని గుర్తు చేశారు. నేడు మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు అంబేద్కర్ లాంటి మహనీయుల ఆశయాలను, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. అత్యధిక పేదరికం కలిగిన దక్షిణ నియోజకవర్గం అభివృద్ధికి తానెంతో కృషి చేశానని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కావాలన్నా పేదలకు మళ్ళీ సంక్షేమ అందాలన్నా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గా వైయస్సార్సీపి ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. విశాఖ వైస్సార్సీపీ జిల్లా ఆర్.టి.ఐ అధ్యక్షుల వడ్డాది దిలీప్, క్యాషియర్ రాజేష్, పొతేల్ అప్పారావు, పుక్కల రవి,పుక్కల సురేష్, సబ్బవరపు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నియంత్రణకు చర్యలు



**విజయనగరం కార్పోరేషన్, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్:** నగరంలో దోమల నియంత్రణకు తగు చర్యలు చేపడుతున్నామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. దోమలు వృద్ధి చెందకుండా అవసరమైన ఫాగింగ్ ప్రక్రియను చేపడుతున్నామన్నారు. ఇందుకోసం రెండు ఫాగింగ్ యంత్రాలను, వాహనాలను సిద్ధం చేశామని చెప్పారు. అలాగే దోమల వృద్ధి కేంద్రాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో వాటిని ప్రక్షాళన చేసేందుకు అవసరమైన యాంటీ లార్వా ఆపరేషన్ ప్రక్రియను కూడా చేపడుతున్నామన్నారు. కాలువల్లో, చెత్తకుప్పల వద్ద, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో టెమోఫాస్ ద్రావణంతో పిచికారి చేస్తున్నామన్నారు. ఇందుకోసం 40 పిచికారి యంత్రాలను ఉపయోగిస్తున్నామని చెప్పారు. అలాగే కుంటలు, చెరువులలో ఆయిల్ బాల్స్ వేయిస్తున్నామన్నారు. ప్రజలు కూడా మరింత చైతన్యవంతులై తమ ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిలవ లేకుండా చూడాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

## గ్రంథాలయంలో 'చదవడం మాకిష్టం' కార్యక్రమం



**గరుగుబిల్లి , ఏప్రిల్ 13, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంధాల యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మి ఆదే శాలు మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమంను నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో భాగంగా పద్యంలు, గద్యంలు, మరియు చదరంగం, క్యారంబోర్డు, పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. ఈసందర్భంగా శాఖా గ్రంధాలయం నిర్వాహకులు నల్ల మధుసూదన రావు మాట్లాడుతూ గ్రంధాలయాల్లో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే పలురకాల పుస్తకాలను సిద్ధం చేశామని వీటిని చదువు కోవాలని కోరారు. పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయ న్నారు. గ్రంథాలయ%శీ%లో జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంతో పాటు విద్యార్థులకు చదువుపై ఆసక్తి కలిగించేలా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం నిర్వహించిన చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని గ్రంథా లయ నిర్వాహకులు మధుసూద నరావు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠకులు ,విద్యార్థులు,పాల్గొన్నారు.

## పలు కళ్యాణ మహోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 13 మేజర్ న్యూస్:** మండ లంలో పలు వివాహ మహొూత్సవాలకు ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆదివారం హాజరయ్యారు. గుమ్మలక్ష్మీపురం మండలంలో పి.ఆమిటి గ్రామానికి చెందిన తాడంగి రామారావు, కుమారి దంపతులు ఆహ్వానం మేరకు తాడంగి వారి కళ్యాణ మహొూత్సవానికి హాజరై చి. వై.వి.వి.ఎస్. వరప్రసాద్, చి.ల.సౌ మాధురి లను, అలాగే దుడ్డుఖల్లు గ్రామానికి చెందిన మండంగి రాముడు, జ్యోతి దంపతులు ఆహ్వానం మేరకు మండంగి వారి కళ్యాణ వేడుకకు హాజరై చి. ల. సౌ అనూషను ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ఆశీర్వదించారు. ఆమె వెంట కూటమి నాయకులు, తదితరులు ఉన్నారు.

## తోటపల్లి ఆలయానికి విరాళము అందజేత



**గరుగుబిల్లి, ఏప్రిల్ 13,మేజర్ న్యూస్:** విశాఖపట్నం కెజిహెచ్ లో చిన్న పిల్లల సర్జరీ విభాగధిపతిగా పనిచేస్తున్న ప్రొఫెసర్ గొర్తి రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ పద్మావతి దంపతులు తోటపల్లి ఆలయ అభివృద్ధికి ఆది వారం 2 లక్షల రూపాయలు విరాళ మును అందజేశారు. తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డొల్లు పారినాయుడుతోపాటు, సభ్యులకు రెండు లక్షల రూపాయల విరాళ మును డాక్టర్ గొర్తి రాజేంద్రప్రసాద్, డాక్టర్ పద్మావతి దంపతులు అందజేశారు. గొర్తి కామశాస్త్రి, విజయలక్ష్మి దంపతులు మరియు గొర్తి సత్యనారాయణ,సుభద్రమ్మ దంపతులు పేరున చెరో లక్ష రూపా యలను విరాళమును అందజేశారని టి టి డి ఎస్ టి ప్రధాన కార్యదర్శి డాక్టర్ పారినాయుడు తెలిపారు. ఈ సందర్భంగా తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## నేడు డా.బిఆర్ అంబేద్కర్ జయంతి



**పార్వతీపురం, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాగ నిర్మాత డా.బి ఆర్ అంబేద్కర్ జయంతి సోమవారం నిర్వహి స్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాల యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళితో కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందన్నారు. అనంతరం సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఎస్ సి నాయకులు తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వివిధ పథకాలు క్రింద మంజూరు పత్రాలు, ఆస్తుల పంపిణీ జరుగు తుందని ఆయన పేర్కొన్నారు.

## 35 రోజుల స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్సెస్ లో చేరండి.. సమ్మర్లో ఎంజాయ్ చేయండి

**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 13 (మేజర్ న్యూస్):** ఈ నెల 25 నుంచి మే నెల 31 వరకు 35 రోజులు పాటు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్సెస్ లో చేరి తమ భవిష్యత్తును దిద్దుకోవాలని "స్పెల్" స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్సెస్ నిర్వాహకులు పి.అభిమన్యూ తెలిపారు. గుమ్మ లక్ష్మీపురం మండలం, ఎల్విన్ పేట లో ఉన్న పావని ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 35 రోజులు పాటు తరగతులను నిర్వహిస్తున్నామని, ఈ మేరకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు ఈ స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను సద్విని యోగం చేసుకోవాలని కోరారు. మాతృభాష "తెలుగు", మన తల్లి. దీనిని ఎన్నడూ మరవద్దు. అలాగే మన అవసరాలను తీర్చు కునేందుకు, దేశ, విదేశా లలో,సాటి మనిషితో మాట్లాడేం దుకు ఖచ్చితంగా ఇంగ్లీషు భాషను నేర్చుకోవాలనీ, అందుకు విద్యార్థి దశలోనే పునాది పడాలన్నారు. స్పెల్ ఇంగ్లీష్ స్పీకింగ్ కోర్సు (35 రోజుల ప్రోగ్రాం)లో మీ పిల్లల్ని చేర్పించాలని కోరారు. ఈ తరగతు లను ఉదయం 9గం"నుండి 11గం"వరకు నిర్వహిస్తామని అన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెంబర్కు సంప్రదించాలని ఆయన తెలిపారు. నామమాత్రపు ఫీజు ఉంటుందని అన్నారు. సెల్ నెంబర్:9490678160.




# ముందుకు సాగని ఉపాధి పనులు



- **వలసలకు సిద్ధమవుతున్న కూలీలు**
- **ఆఫీసు కదలని సిబ్బంది**
- **ప్రకటనలకే పరిమితమవుతున్న ఆదేశాలు**
- **30 పంచాయతీల్లో దివ్యంగులే పనులు చేస్తున్న వైనం**
- **పది వారాలుగా బిల్లులు చెల్లించని వైనం**



**(పార్వతీపురం, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్)**

జిల్లా, నియోజకవర్గం అధికారుల ఆదేశాలు ప్రకటనలకే పరిమిత మవుతున్నాయి. ఎందుకో, ఏమో గాని మండల స్థాయి సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించక ఉపాధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. పనులు లేవని కూలీలు వలసలకు సిద్ధమవుతున్నారు. సిస్టమ్ మారిందని, అందుకే పనులు కల్పించడంలో జాప్యం జరుగుతుందని సంబంధిత ఉపాధి అధికారులు చెప్పి. తప్పించుకుంటున్నారు. పార్వతీపురం మండలం లో 30 పంచాయతీలకు గాను దాదాపుగా 1042 వేలు మంది అందులో దివ్యంగులు 200 మంది ఉపాధిజాబ్ కార్డులు ఉండగా అందులో కూలీలు ప్రస్తుతం పనులు చేయడం విచారకరం. కూలీలు పొట్ట నింపడానికి 15 ఏళ్ళ క్రితం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం పార్వతీపురం మండలం లో రాను రాను దిగజారి పోతోంది. ఈ ఏడాది కి 241పనులు మంజురు అయ్యాయని అందులో ఫారం పాండ్స్ 600, చెరువులు అభివృద్ధి కి 40, పశు వులు శాలలు 150 మంజూరు కాగా అందులో 70 శాలలు పూర్తి అయ్యాయని పెదబొండపల్లి గ్రామం లో 390 మంది మాత్రమే పని చేస్తున్నారని, ఎస్సి, ఎస్సి లకు మాత్రమే పనికల్పించామని గ్రామీణ ఉపాధి హామీ ఏ పి ఓ తెలియజేసారు ఉపాధి అధికార సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పనులు కావాలని కూలీలు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ పట్టించుకునే నాథుడు లేక ఫలితం కానరాక ఇక వలసలే శరణ్యమని ఇక మూటా ముడి సర్దుకొని వలసలకు సిద్ధమవుతున్నారు. గత రెండేళ్లతో పోలిస్తే ఈ ఏడాది 20 శాతం మందికి కూడా ఉపాధి పనులు కల్పించకపోవడం గమనించదగ్గ విషయం. గత రెండేళ్ల క్రితం 13 వేల నుంచి 16వేల మంది కూలీలు పనులు చేపట్టేవారు. నిన్న నేడు చూసుకుంటే 3500 మందికి మించకుండా ఉపాధి పనులకు వెళ్లడం విడ్డూరం...విచారకరం. మరి నత్తనడకనసాగుతున్నాయి. కుందేలులా పరిగెట్టే విధంగా ఉపాధి పనులు జరపడానికి జిల్లా అధికారులు గాని, నియోజకవర్గం అధికారులుగాని క్షేత్ర స్థాయిలో పర్యటించి ఆకలిగొన్న ప్రతి ఒక్క కూలీకి పని కల్పించాలని పలువురు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు. పార్వతీపురం మండలం లో ల్యాండ్ లెవెలింగ్, చెరువుల అభివృద్ధి, గృహ నిర్మాణ సంస్థ తదితర పనులుకు కూలీలను సిద్ధం చేయాలని ప్రజల ఉద్దేశ్యం. నెలసరి లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటున్న అధికార సిబ్బంది ముందు ఆఫీస్ కదిలి క్షేత్రస్థాయి పర్యటన చేస్తే ప్రజల కష్టసుఖాలు తెలుస్తాయని, ఆ ప్రాంతం బట్టి వారికి ఏ విధమైన పనులు కల్పించాలో అవగాహన వస్తుందని ఉపాధి సిబ్బంది కి పలువురు సూచిస్తున్నారు. పార్వతీపురం మండలంలో సుమారు 80 చెరువులు ఉండగా ప్రస్తుతం 5 నుంచి ఆరు చెరువులు కూడా అభివృద్ధికి నోచుకోక పోవడం విచారకరం. కొన్ని ప్రాంతాల్లో చెరువుల అభివృద్ధి దశాబ్దాలుగా జరగకపోవడం సంబంధిత క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం కనిపిస్తోందని వేరే చెప్పనక్కర్లేదు. మండల కేంద్రమైన పార్వతీపురం మండలం లో లో పెదబండపల్లి గ్రామంలో తామర చెరువు, నీళ్ల చెరువు, జోడు బందలు, ఆమడ సాగరంఅభివృద్ధి పనులు జరగకపోవడం విడ్డూరం. జిల్లా అధికారుల పరివేక్షణ లోపము కారణంగా క్షేత్ర స్థాయి సిబ్బంది పనులు జరపడంలో జాప్యం వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతిరోజు పనులు లేక ఉపాధి కూలీలు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా సిబ్బంది పట్టించుకో పోవడం వలన చేసేది లేక కూలీలు పై జిల్లాలు వెళ్ళిపోవడానికి సిద్ధమవుతున్నారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వలసలను అడ్డుకొనే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

## నూకంబికా అమ్మవారికి దర్శించుకున్న
# మాడుగుల ఎమ్మెల్యే బండారు



అనకాపల్లి ప్రతినిధి,ఏప్రిల్ 13,మేజర్ న్యూస్:

నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు

అనకాపల్లి ప్రతినిధి ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ నూకాలమ్మతల్లి నెల జాతరలో భాగంగా ఆదివారం మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సతీ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.నూకాలమ్మ ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే బండారు కు ఆలయ కమిటీ ప్రతినిధులు, అధికారులు స్వాగతం పలికారు . మాజీ మంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కూడా బండారు తోపాటు అమ్మవారిని దర్శించుకున్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకై అందరూ కలిసి పోరాడాలి

**విశాఖపట్నం, ఏప్రిల్ 13 మేజర్ న్యూస్:** ఆదివారం ఉదయం ప్రజానాట్యమండలి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల్లో భాగంగా రాజ్యాంగ పరిరక్షణ సమ్మేళనం పేరుతో నిర్వహించిన కళాకారుల ర్యాలీ ఎల్ఐసి బిల్డింగ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆర్ నారాయణ మూర్తి జండా ఊపి ప్రారంభించారు. ఈ ఊరేగింపులో కళాకారులు జిల్లా నలుమూలల నుంచి డప్పులు తీన్మార్లు కోలాటాలు డాన్సులు నాటికలు వేసే కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం వరకు ర్యాలీ జరిగింది అనంతరం జరిగిన ప్రారంభ సభలో అంబేద్కర్ హాఫ్మీ జ్యోతిరావు పూలే బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటాలకు సినీ నటులు దర్శకులు ఆర్ నారాయణ మూర్తి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం ఆంద్ర మాల్యాద్రి కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అరుణ్ జీ వై రాజు పూలమాలల వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం ఈ కార్యక్రమంలో కళాకారులు పెద్ద ఎత్తున భాగస్వాములై రాజ్యాంగ పరిరక్షణకు కంకణబద్ధులు అవకాశాల కోసం రిజర్వేషన్ల అమలు కోసం కెవిపిఎస్ అనేక పోరాటాలు చేస్తుందని ఈ కార్యక్రమం ప్రజానాట్యమండలి కెవిపిఎస్ కలిసి నిర్వహించడం అంబేద్కర్ కు అర్పించే ఘన నివాళి అని తెలియజేశారు పిఎన్ఎమ్ జిల్లా అధ్యక్షులు జి రమణ కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి టి చిరంజీవి సభా కార్యక్రమానికి అధ్యక్షత వహించగా ఈ సభలో పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఎం చంటి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సుబ్బన్న వై రాజు కే సత్యనారాయణ జి స్టాలిన్ ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు . ఈ సభలో దింసా నృత్యం రాజ్యాంగ పరిరక్షణ నాటిక బాలబాలికల నృత్య ప్రదర్శనలు మహిళా కోలాట బృందాలు దేశభక్తి గేయాలు చూపరులను ఆకర్షించాయి కళాకారుల ప్రదర్శనలో అంబేద్కర్ వేషధారణ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు అందరికీ ఆర్ నారాయణ మూర్తి, కే లోకనాథం, ఆంద్రమాల్యాద్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేయడం



## రోజు నడవండి చిరకాలం ఆరోగ్యంగా వుండండి

అక్కయ్యపాలెం ఏప్రిల్ 13 మేజర్ న్యూస్.ఆరోగ్యవంతమైన జీవితం సాగించాలంటే నడక, నడవడిక బాగుండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , మింది గ్రామ పెద్ద ఈటి రంగారావు అన్నారు. ఆదివారం ఉదయం బీచ్ పి వి గ్రౌండ్ లో 150 మందితో ఏర్పాటు అయిన వాకర్స్ సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈటి రంగారావు నేత్రృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మింది ,బిహెచ్ పివి ప్రాంతాలకు చెందిన వారు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిప్రతి రోజు నడవండి చిరకాలం ఆరోగ్యంగా వుండండిలిఅని పిలుపునిచ్చారు .నడక, నడవడిక బాగుంటే ఆరోగ్య కరమైన జీవితం సాగుతుందన్నారు.బిహెచ్పివి గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ద్వారా వివిధ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్త మన్నారు .ప్రతిరోజు చిరకాల మిత్రులు కలుసుకోవడం ద్వారా వారి సాధక బాధకాలు తెలుసుకొని ఒకరికొకరు సహాయ సహకారాలు అందజేసుకునే అవకాశం ఉంటుంది అన్నారు. అందరూ ఆరోగ్యం బాగుండాలని ఈ సంఘం ఏర్పాటు చేశామన్నారు. మిత్రులంతా కలిసి ప్రతిరోజు నడక ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారాలని ఆకాంక్షించారు. సంగం దినదిన పరమార్ధమై మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పలువురు కమిటీ సభ్యులు మాట్లాడారు.

# గోవులు మృతి పై తప్పుడు ప్రచారాలు తగదు

### - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



నరసన్నపేట ఏప్రిల్ 13 మేజర్ న్యూస్: నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆదివారం క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని భ్రష్టు పట్టిం చిందని, భక్తులు పరమ పవిత్రంగా భావించే లడ్డు తయారీలో కూడా కల్తీ నెయ్యి నెయ్యినివాడిందని.తిరుమల చరిత్ర లో ఎన్నడూ లేని విధంగా వైసిపి ప్రభుత్వ హయంలో అక్రమాలు జరిగాయి.తిరుమల పవిత్రత మంట గలిసిందని,సామాన్య భక్తులను గాలికొదిలి వీఐపీ సేవలో తరించారు.బ్రేక్ దర్శనాలను కూడా అమ్ముకున్న ఘనత వైసిపి ప్రజా ప్రతినిధులదని అన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తిరుమల దేవస్థానము పవిత్రతను కాపాడటానికి, సామాన్య భక్తులను మెరుగైన సేవలు అందించడానికి అనేక చర్యలు తీసుకుందని, వైసిపి ప్రభుత్వం హయంలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టి, పూసలను శిక్షించేందుకు కఠిన చర్యలు చేపడుతుందని, విచారణ కారణంగా నాడు వైసిపి నాయకులు చేసిన అరాచకాలు బయటకు వస్తున్నాయి.వాటి నుండి దృష్టి మరల్చుడానికి టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి టిటిడి గోశాలలో గోవులు మృతి చెందాయని దృష్ప్రచారం చేస్తున్నారు.టిటిడి గోశాలలో గోవులు సంరక్షణ కొరకు 260 మందికి పైగా సిబ్బంది పనిచేస్తూ ,గోశాలలో ఉన్న 2668 గోవులను కంటికి రెప్పలా చూసుకుంటున్నారు.తిరుమల లో వైసిపి హయంలో జరిగిన అక్రమాలను,అపాచారాలను సరిదిద్ది తిరుమల పవిత్రను కూటమి ప్రభుత్వం కాపాడుతుంది.దీనితో కూటమి ప్రభుత్వం కు మంచి పేరు వస్తుండటంతో దానిని చూసి ఓర్వలేక వైసిపి పార్టీ భూమన కరుణాకరరెడ్డి ఆధ్వర్యంలో అనేక కుట్రలు చేస్తుంది.నాడు వైసిపి ప్రభుత్వం వీఐపీ సేవలో తరిస్తే నేడు కూటమి ప్రభుత్వం సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తుంది. సర్వ దర్శనం చేసుకొనే భక్తులకు త్వరితగతిన దర్శనం అయ్యే విధంగా అనేక చర్యలు తీసుకోండి.ఉచిత అన్నదానం లో వడ్డించే భోజనం విషయంలో గాని,ప్రసాదాలు లో గాని నాణ్యతా ప్రమాణాలు మెరుగు పరిచింది.భూమన కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే తిరుమలలో సర్వ దర్శనం చేసుకొని బయటకు వచ్చిన భక్తులను అడిగితే ఎవరి పాలన లో తిరుమల ఎలా ఉందో భక్తులే తెలియజేస్తారని, నాటి ప్రభుత్వానికి నేటి ప్రభుత్వానికి ఉన్న తేడాను విడమర్చి చెబుతారని ఎమ్మెల్యే రమణమూర్తి అన్నారు. ప్రభుత్వంపై బురద జల్లే దుష్ప్రచారాలను ప్రజలే తిరస్కరిస్తున్నారని అన్నారు.

## నేడు అంబేద్కర్ 134వ జయంతి



నందిగాం: సూర్య. ఏప్రిల్ 13.మేజర్ న్యూస్.

అంబేద్కర్ 134వ జయంతి రేపు అనగా దీన ఉదయం 9.30 గంటలకు నందిగాం మండల కేంద్రం హరిదాసు పురం గ్రామ పంచాయతీ విశ్రాంతి భవనం దగ్గర ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గరకు అంబేద్కర్ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు అలాగే కూటమి సభ్యులు అందరికి ఇదే మా ఆహ్వానం అని కమిటీ పెద్దలు కోరారు. మీరందరు తప్పకుండ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జరుపుకోవాలని మా కమిటి తరుపున కోరుకుంటూన్నాము.అని కోరారు.

### కైలాస పట్నం బాణాసంచ ప్రేలుడు సంఘటనపై
## ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి

అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్

అనకాపల్లి జిల్లా కోటవురట్ల దగ్గర బాణాసంచా తయారీ కేంద్రంలో చోటు చేసుకున భారీ పేలుడు మూలంగా ఎనిమిది మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి దిగ్భ్రాంతికి లోనయ్యానని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. బాణాసంచా ప్రేలుడు కారణంగామృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం అన్నారు. ప్రమాద ఘటన గురించి తెలియగానే రాష్ట్ర హెూమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత తో ఫోన్లో మాట్లాడానని అన్నారు. ప్రమాద ఘటన వివరాలు, బాధితుల పరిస్థితి గురించి తెలిపారు. అధికార యంత్రాంగం సత్వరమే స్పందించింది. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలందించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటుంది. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొంటుంది.కొద్ది రోజుల కిందట అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనకు వెళ్ళిన సందర్భంలో విశాఖలో భారీ పరిశ్రమలతోపాటు చిన్న, మధ్య, సూక్ష్మ పరిశ్రమల్లో పర్యావరణ సంబంధిత అంశాల్లో తీసుకోవాల్సిన చర్యలతోపాటు భద్రతపరమైన జాగ్రత్తల గురించి చర్చించాలని భావించాను. అత్యవసరంగా సింగపూర్ వెళ్లాల్సి వచ్చింది. తదుపరి విశాఖ పర్యటనలో ఈ అంశంపై దృష్టిపెడతానని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించారు.

# ఉచితంగా వైద్య శిబిరం



విశాఖపట్నం మేజర్న్యూస్ సృజనవా ణి స్వచ్చంధ సేవ సంస్థ విశాఖపట్నంలో 13వ తేదీ ఏప్రిల్ 2025 కోనాం పంచాయతీ లో గుడివాడ ఆవాస గ్రామాలలో ప్రజలకు ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. 70 మంది కి వైద్య సదుపాయాలు అందించి , మంచి ఆహారపు అల వాట్లు పై అవగాహన కల్పించడం జరిగింది. డాక్టర్ మౌనిక గారిచే వైద్య పరీక్షలు నిర్వహించి, బి.పి, షుగర్ పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించి, శిశు సంరక్షణపై అవగహన కల్పించడం జరిగింది. అప్పలరాజుపురం లో గల లలిత దేవి వృద్ధాశ్రమంలో వృద్దులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు ఇవ్వడం జరిగింది. సృజనవాణి సభ్యులు ఆనంద్, , జనార్దన్, హాసిని, రమేష్, పల్లవి పాల్గొన్నారు.

### పోలాకి లో గంజాయి పట్టివేతకు
## కనైన్ డాగ్ తో విస్తృత తనిఖీలు



పోలాకి, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్:- పోలాకి మండలంలో గంజాయి అమ్మకాల నియంత్రణ పై దృష్టి సాధించినట్లు ఎస్ఐ జి.రంజిత్ తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం పోలాకి బజార్ జంక్షన్లో గంజాయి పట్టుకునేందుకు పోలాకి పోలీసులు కెనైన్ డాగ్ వాడారు. అన్ని షాప్ లు మరియు వాహనాలను గంజాయి విషయమై తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జి.రంజిత్ తో పాటు పోలాకి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఆక్రమణల జోరు ఆగదా.!

- సెలవు రోజులు, రాత్రి సమయాలలో ఆక్రమణల జోరు.
- పేట పంచాయితీలో జోరుగా చెరువులు భూ ఆక్రమణలు.
- రెవెన్యూ, పంచాయతీ అధికారుల నిర్లక్ష్యమే ఆక్రమణలకు ఆజ్యం.
- గాంధీనగర్ 4 రిజర్వ్ స్థలం ఆక్రమణ



నరసన్నపేట ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ : నరసన్నపేట పట్టణంలో ఆగని ఆక్రమణలు, అడ్డుకొని అధికారులు నిత్య కృత్యముగా మారిన ఆక్రమణల దందా వెనువెంటనే నిర్మాణాలు చూస్తూ సహకరిస్తున్న రెవెన్యూ పంచాయతీ అధికారులు. ఆదివారంనరసన్నపేట ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న నరసన్న చెరువులో షెడ్ నిర్మాణం శరవేగంగా సాగుతుంది. ఇప్పటికే సగం కంటే ఎక్కువ నరసన్న చెరువు ఆక్రమణలకు గురికాగా ఆదివారం మరో షెడ్ నిర్మాణం కొనసాగుతుంది. మారుతి నగర్ ఒకటివ వీధి వద్ద ఆక్రమణ గ్రామపంచాయతీ రెవెన్యూ అధికారుల సహకారంతో ముందుకు సాగింది. 16వ నెంబర్ జాతీయ రహదారికి ఆనుకొని మారుతీ నగర్ నుండి నరసన్న చెరువు వరకు కొందరు రాజకీయ నాయకులు, అధికారుల సహకారంతో శరవేగంగా ఆక్రమణల జోరు కొనసాగుతుంది. అడ్డుకునేందుకు ప్రయత్నించని అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ భూములు అన్యక్రాంతమవుతున్నాయి. నరసన్నపేట పట్టణంలోని గాంధీ నగర్ నాలుగో వీధి రిజర్వ్ స్థలం కొంతమంది స్వార్థపరుల హస్తగతం అవుతున్నది. గత ఐదు సంవత్సరాల నుండి ఈ స్థల వివాదం కొనసాగుతుండగా నేడు ఆక్రమణకు పునాదులు పడుతున్నాయి. గతంలో గ్రామపంచాయతీ రెవెన్యూ అధికారులు సర్వేలు నిర్వహించి ఈ భూమి రిజర్వ్ స్థలంగా నిర్ణయించారు. అన్యాక్రాంతం కాకుండా చుట్టూ ప్రహరీ నిర్మాణానికి పాలకవర్గ తీర్మానం కూడా చేసింది. తీర్మానం చేసి మూడేళ్లపైగా అవుతున్న ఇంతవరకు ఎటువంటి నిర్మాణం చేపట్టకపోవడం వల్ల నేడు అన్యాక్రాంతం అవుతుంది స్థానిక వీధివాసులు తెలియజేశారు. పలుమార్లు పంచాయితీ రెవెన్యూ అధికారులకు విన్నవించినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఆక్రమణ వైపు దృష్టిసారించి ప్రభుత్వ భూములను కాపాడాలని నరసన్నపేట పట్టణవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## ఎమ్మెల్యే కూన రవికుమార్‌కి స్వాగతం పలికిన టీడీపీ నాయకులు

ఆమదాలవలస, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్

శాసనసభ పియుసి కమిటీ చైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అమెరికా దేశం పర్యట ముగించుకుని స్వదేశానికి వచ్చిన సందర్భంగా అభిమానులు, పార్టీ శ్రేణులు విశాఖపట్నం విమానాశ్రయం వద్ద ఆదివారం ఘన స్వాగతం తెలిపారు. ఎమ్మెల్యే రాకను పురస్కరించుకొని పార్టీ నాయకులు, శ్రేణులు పెద్ద ఎత్తున విమానాశ్రయం వద్దకు చేరుకున్నారు. విమానాశ్రయం వద్ద పూల మాలలు, సాలువలు కప్పి, పూల బొకేలు అందించి ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల ఢిల్లేశ్వరరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నూక రాజు, యువజన నాయకుడు బగాది రామినాయుడు, సర్పంచులు, ఎంపీటీసీలు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## పల్లె నిద్ర చేసినఎమ్మెల్యే ఎంజీఆర్



మెలియాపుట్టి. ఏప్రిల్ 13. మేజర్ న్యూస్...

తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పల్లె వెలుగు - స్వర్ణ గ్రామం పథకంలో భాగంగా గ్రామాభివృద్ధిని ప్రోత్సహించే దిశగా పల్లె నిద్ర కార్యక్రమం మెలియాపుట్టి మండలం సుర్జిని గ్రామంలో మొదటిరోజు పల్లెనిద్ర కార్యక్రమంలో పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు . శనివారం రాత్రి పల్లె నిద్ర చేసి ఆదివారం ఉదయం గ్రామలో తిరుగుతూ గ్రామ సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న బావులు, వీధులలో మురికి కాలువలు, రోడ్లను పరిశీలించారు. పేదలకు ఇల్లు మంజూరు చేయాలని, గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలని పలువురు ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేశారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అందరు సహకారంతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



ఆమదాలవలస రూరల్, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్

సత్యసాయి సేవా సమితి అక్కులపేట- శ్రీనివాసాచార్యులు పేట సమితి ఆధ్వర్యంలో పాలకొండ రోడ్డు అక్కులపేట జంక్షన్ బస్ స్టాప్ వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. వేసవికాలం పురస్కరించుకొని చలివేంద్రంతోపాటు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు సత్యసాయి సేవా సంస్థల జోనల్ కన్వీనర్ ఎం. జనార్ధన్ రావు తెలిపారు ఈ కార్యక్రమంలో బనిశెట్టి సాయి కృష్ణ, పవన్, గోవిందరావు, మన్మధ మాస్టారు, సంతోష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు. సత్యసాయి సేవ సంస్థలు నిత్యం ప్రజలకు సేవా కార్యక్రమాలను అందించే కార్యక్రమంలో భాగంగా చలివేంద్రం, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని జనార్ధనరావు తెలిపారు.

## ప్రశాంతంగా రెసిడెన్షియల్ ప్రవేశ పరీక్షలు



నరసన్నపేట ఏప్రిల్ 13 మేజర్ న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో ఇంటర్మీడియట్, 5వ తరగతి ప్రవేశాలకు ప్రవేశ పరీక్షను ఆదివారం తామరపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటినరీ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించారు. 5వ తరగతి ప్రవేశానికి ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 121 విద్యార్థులు మంది హాజరు కావలసింది ఉండగా, 111 మంది విద్యార్థులు హాజరైనట్లు, పదిమంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి నిర్వహించిన పరీక్షకు 132 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 103 మంది విద్యార్థులు హాజరయ్యారని, 29 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ప్రిన్సిపల్ ఆర్. వి కృష్ణతారా తెలియజేశారు. ప్రవేశ పరీక్షను అధ్యాపక బృందం కళాశాల సిబ్బంది సహకారంతో ప్రశాంతంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ తెలియజేశారు.

## పది రోజుల్లో ఉద్దానం మంచినీటి ప్రాజెక్టు నుంచి పలాస కాశీబుగ్గ జంట పట్టణాలకు త్రాగునీరు.



పలాస,ఏప్రిల్ 13,మేజర్ న్యూస్.

ఉద్దానం మంచినీటి ప్రాజెక్టు నుండి పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘమునకు వాటర్ సప్లై కొరకు అక్కుపల్లి జంక్షన్ నుండి స్థానిక ఆర్ డబ్ల్యూఎస్ ఆఫీస్ వద్ద గల ఓవర్ హెడ్ ట్యాంకు వరకు నిర్మితమవుతున్న పైప్ లైన్ పనులపై పలాస లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష తో మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు చర్చించారు. ఈ పనులను సాధ్యమైనంత తొందరగా,10 రోజుల్లో పూర్తి చేసి జంట పట్టణాల ప్రజలకు త్రాగునీరు అందించాలని ఎమ్మెల్యే గౌతు శిరీష ఈ సందర్భంగా కోరారు. పురపాలక సంఘంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై కమిషనర్ రామారావు ఎమ్మెల్యే శిరీష కు వివరించారు.కమిషనర్ రామారావు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పైప్ లైన్ పనులను వేగవంతం చేసి అనుకున్న సమయాని కంటే ముందుగానే పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే శిరీష కు నివేదించారు.

## టీటీడీ గోమరణాలపై భూమన కరుణాకరరెడ్డి అసత్య ప్రచారం

### మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు కుట్ర పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

పలాస,ఏప్రిల్ 13,మేజర్ న్యూస్.



ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై టిటిడి బోర్డు మాజీ చైర్మన్,చిత్తూరు,తిరుపతి ఉభయ జిల్లాల వైయస్సార్సీపి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని,మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మండి పడ్డారు. ఈ సందర్భంగా ఆమె ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ అదో నల్లరాయి..దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ గతంలో వెంకటేశ్వరస్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకీర్ రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారని అన్నారు. అలజడి సృష్టించేందుకు,ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం కరుణాకరరెడ్డి చేస్తున్నారని,కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**గోమరణాలపై తప్పుడు ప్రచారం.**

గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ నేడు టిటిడి బోర్డు మాజీ చైర్మన్,చిత్తూరు,తిరుపతి ఉభయ జిల్లాల వైయస్సార్సీపి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవం అని,గోశాలలోని ఆవులు వృద్ధాప్యం,ప్రసవం సమయంలో వ్యాధులతో నెలకు సగటున 10 ఆవుల వరకు మృత్యువాత పడుతుంటాయని,ఇవి గత అయిదేళ్ల గణాంకాలు చూస్తే స్పష్టమవుతుందని గుర్తు చేశారు.ఇప్పుడు గడిచిన మూడు నెలల్లో వృద్ధాప్యం,వ్యాధులు వంటి కారణాలతో 40 ఆవులు మృత్యువాత పడడం జరిగిందే తప్పా మరే కారణం కాదని ఎమ్మెల్యే శిరీష స్పష్టం చేశారు

# బీజేపీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి

### ఎంపీ సీఎం రమేష్
### గ్రామాల్లో పర్యటించేలా గావ్ ఛలో అభియాన్ కార్యక్రమం



అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్: యలమంచిలి నియోజకవర్గం బిజెపి క్రియాశీలక కార్యకర్తల సమావేశం అచ్యుతాపురం స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో గావ్ చలో కార్యక్రమం ద్వారా ప్రతీ ఇంటికి బీజేపీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలి అని పిలుపునిచ్చారు.గ్రామాలలో బీజేపీ నేతలు మన కార్యకర్తలను కలవడం ప్రతి ఇంటికి ప్రధాని నరేంద్ర మోడీ గారు దేశవ్యాప్తంగా చేస్తున్నటు వంటి అభివృద్ధి కార్యక్రమాల సంక్షేమ పథకాల గురించి తెలియజేయలన్నారు.గ్రామాలలో ఆల యాల సందర్శన తర్వాత గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాలు, సచివాలయాల పనితీరు తెలుసుకోవాలని ప్రతి ఒక్కరికి బిజెపి కార్యకర్త అండగా నిలవాలన్నారు.అద్భుతమైన భావాజలం గల వ్యక్తులు మన బిజెపి పార్టీలో ఉండడం అదృష్టమని మొదటగా దేశం తర్వాతే మనం అనే సిద్ధాంతాన్ని దేశవ్యాప్తంగా ఉన్న బిజెపి కార్యకర్తలు తూచా తప్పకుండా పాటిస్తారని క్రమశిక్షణ గల క్రియాశీలక సభ్యులు భారతీయ జనతా పార్టీలో లక్షల్లో ఉంటారు అన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామాల్లో బిజెపి బలోపేతానికి కృషి చేయాలని నాయకులకి కార్యకర్తలకు పూర్తిస్థా యిలో అందుబాటులో ఉంటామని భరోసా కల్పించారు.రేపు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా 20 రోజులు పాటు ఘనంగా నిర్వహించే రథయాత్రకు ముఖ్యఅతిథిగా రావాలని ఎంపీ సీఎం రమేష్ కి రావాలని మున్సిపల్ చైర్ పర్సన్ రామకుమారి ఆహ్వానం అందించారు.కార్యక్రమం అనంతరం పలువురు నాయకులు బిజెపి సిద్ధాంతాలకు ఆకర్షితులైన నాయకులకు సీఎం రమేష్ కండువా వేసి ఆహ్వానించారు.కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు , ఎలమంచిలి మున్సిపాలిటీ చైర్ పర్సన్ పిల్ల రమాకుమారి , నియోజకవర్గ కన్వీనర్ రాజన్న నాయుడు , జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ అధిక సంఖ్యలో క్రియాశీలక కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారుల

### ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో
## తేగడ కేజీబీవీ విద్యార్థి ఘనత



కశింకోట, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్

కశియుకోట మండలంలోని తేగాడ కేజీబీవీ పాఠశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని బైపీసీ గ్రూపులో కే. రాజులమ్మ అనే విద్యార్థిని అత్యుత్తమ ఫలితాన్ని సాధించింది. ఇటీవల విడుదలైన ఫలితాల్లో 983 మార్కులు సాధించి రాష్ట్రంలోని అన్ని కేజీబీవీ పాఠశాలలో మొదటి స్థానం సాధించిందని కేజీబీవీ పాఠశాల ఎస్ఓ చంద్రకళ తెలిపారు. విద్యార్థినే రాజులమ్మ సన్ షైన్ స్టార్స్ అవార్డుకు ఎంపిక చేయబడిందని, ఈనెల 15వ తేదీన విజయవాడలోని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డు అందుకోనుందని చంద్రకళ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో బైపిసి గ్రూపులో రాష్ట్రంలో ఉన్న అన్ని కేజీబీవీ పాఠశాలలో కంటే కశింకోట మండలంలో గల తేగాడ కేజీబీవీ విద్యార్థిని కే. రాజులమ్మ అత్యుత్తమ ఫలితాన్ని సాధించడంతో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు విద్యార్థిని ఏ రాజులమ్మను అభినందించారు. అలాగే పాఠశాల ఎస్ ఓ చంద్రకళను, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

## ప్రభుత్వానికి ప్రజలకు వారధి మీడియా.



కోటవురట్ల (అనకాపల్లి), ఏప్రిల్ 13, మేజర్ న్యూస్: ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా మీడియా అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని శాసనమండలి మాజీ సభ్యులు డీవీ సూర్య నారాయణ రాజు అన్నారు. కోటవురట్ల మండలం, ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం జరిగిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నర్సీపట్నం ప్రెస్ క్లబ్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన జర్నలిస్టులకు తగు న్యాయం జరగడం లేదని అన్నారు. జెడ్పీటీసీ ఉమా దేవి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని అన్నారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నది ఫెడరేషన్ మాత్రమేనని అన్నారు. కోటవురట్ల మండల నాయకులు పార్టీలకు అతీతంగా జర్నలిస్టుల సమస్యలపై స్పందించడం అభినందనీయమని అన్నారు. నర్సీపట్నం ప్రెస్ క్లబ్ కార్యదర్శి ఎం. రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జానకి శ్రీను, మండల వైసీపీ అధ్యక్షులు కె. శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ సీత బాబు (దత్తుడు), జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. ఈశ్వరరావు, జిల్లా అధ్యక్షులు భీమరశెట్టి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఖాదర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఎస్.కె. బాషా, ప్రధాన కార్యదర్శి ఎం. మల్లేశ్వరరావు, విశాఖ సిటీ అధ్యక్షులు ఈశ్వరరావు, కార్యదర్శి మదన్, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కె. గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వై. నాగు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

### శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధిలో వసతి గృహాలు కావాలని
### ట్రావన్ కోర్ దేవస్యం బోర్డు కు వినతి



భీమునిపట్నం, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ : భీమిలి శ్రీ వీరాంజనేయ అయ్యప్ప స్వామి సేవా సంఘం అధ్యక్షులు కొమ్మినేని ఎర్రినాయుడు, ప్రధాన కార్యదర్శి మొకర నర్సింగరావు, ఉపాధ్యక్షులు కదిరి జగన్నాథం మరియు కోశాధికారి పిల్లి శ్రీను కార్యవర్గ సభ్యులతో కలిసి కర్ణాటక బెల్గాం గురుస్వామి సురేష్ మరియు లక్ష్మీపురం అయ్యప్ప సేవా పీఠం డాక్టర్ గాడు తాతి నాయుడు ఇరువురు ఆధ్వర్యంలో ఆదివారం శబరిమల అయ్యప్పస్వామి ట్రావణ్ కోర్ దేవస్వమ్ బోర్డు చైర్మన్ మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లను కలసి శబరిమల స్వామివారి సన్నిధానంలో భీమిలి శ్రీ వీరాంజనేయ అయ్యప్పస్వామి సేవా సంఘానికి అదే విధంగా భీమిలి తీరంలో అయ్యప్ప ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బి. బాలసుబ్రమణ్యం పేరు మీద రెండు వసతి గృహాలు కావాలని అందుకు అవసరమైన డిపాజిట్లును దేవస్థానం వారికి చెల్లిస్తామని తెలియజేస్తూ వినతిపత్రం అందజేశారు. అందుకు ట్రావెన్ కోర్ ద్వెస్వమ్ బోర్డు త్వరలోనే సమాచారం అందజేస్తామని అనంతరం డిపాజిట్లు చెల్లించండి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా పశుగణాఅభివృద్ధి సంఘం చైర్మన్ గాడు వెంకటప్పుడు, సింగనబంద సర్పంచ్ గాడు వెంకటనారాయణ, భీమిలి శ్రీ వీరాంజనేయ స్వామి సేవా సంఘం సభ్యులు పార్దు కళ్యాణ్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

### స్పీకర్ అయ్యన్న నిధులతో
## స్మశాన వాటికకు భూమి పూజ



గొలుగొండ ఏప్రిల్ 13 మేజర్ న్యూస్

గొలుగొండ గ్రామ పంచాయితీలోస్మశాన వాటికి భూమి పూజా కార్యక్రమం చేయడం జరిగింది ఈమధ్య కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అడిగర్ల నాని బాబు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్ గ్రామ సర్పంచ్ కసిపిల్లిఅప్పారావు మాజీ సర్పంచులు పారేపల్లి నాగేశ్వరావు కొమరోలు చిట్టి బాబు మాజీ ఎంపీపీ గారు కె. లక్ష్మీనారాయణ బీసీ సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు గండేపల్లి రాము ఎక్స్ వైస్ సర్పంచ్ రాయపు రెడ్డిరాము ఎక్స్ ఎంపీటీసీ గండం ఈశ్వరరావు రావు గ్రామ పార్టీ సెక్రెటరీ పోతన లావరాజు కస్తూరిబాయ్ స్కూల్ చైర్మన్ కె.పట్టాలు మండల పార్టీ సీనియర్ నాయకులు రాయపు రెడ్డి జమీల్ గాది శ్రీను చెట్ల శివ కాల లవ రాజు మరియు పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో విగ్రహా పునఃప్రతిష్ఠ మహెూత్సవం



నర్సీపట్నం ఏప్రిల్ 13 మేజర్ న్యూస్:నర్సీపట్నం శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో విగ్రహ పునఃప్రతిష్ఠ మహెూత్సవం గౌరవనీయులు సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి ఆదేశాల మేరకు, మే 6, 7, 8 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని వారి సతీమణి గౌరవ కౌన్సిలర్ శ్రీమతి చింతకాయల పద్మావతి గారు మరియు తనయుడు రాజేష్ గారు ఆలయాన్ని సందర్శించి, నిర్వహణ పనులను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో సమావేశమై, పునఃప్రతిష్ట కార్యక్రమానికి సంబంధించిన దిశానిర్దేశాలను అందించారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని, మూడు రోజులపాటు జరిగే కార్యక్రమాలను సుదీర్ఘంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



ఆనందపురం ఏప్రిల్ 13 మేజర్ న్యూస్ ఆనందపురం మండలం ఆనందపురం హైస్కూల్ నందు 1996-2000 మధ్య చదివిన పూర్వ విద్యార్థులు కలుసుకున్నారుఈ కార్యక్రమం లో అప్పటి ప్రధానోపాధ్యాయులు సన్యాసిరావు గారు ప్రసాదరావు గారు సుభాకర్ మాస్టర్ మరియు సుమారు 15 మంది ఉపాద్యాయులు మరియు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు కోరాడ వెంకటేశ్ శినగం రామారావు మేడిశెట్టి రాంజీ సియాద్రి అప్పలరాజు కిలాని అప్పలరాజు మీసాల రాజు పిన్నింటి సన్యాసిరావు నిమ్మల అప్పలరాజు బంటుబిల్లీ అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగింది

# అంబేద్కర్ స్మృతి వనాన్ని శుభ్రం చేసిన బిజెపి ప్రతినిధులు



పద్మనాభం, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్:

ఈ నెల 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ దేశ నాయకుల పిలుపుమేరకు విశాఖపట్నం జిల్లా పద్మనాభం లోని అంబేద్కర్ స్మృతి వనాన్ని, అలాగే పాండ్రంగి గ్రామంలో ఉన్న అంబేద్కర్ స్మృతి వనాన్ని పద్మనాభం మండల భారతీయ జనతా పార్టీ నాయకులు ఆదివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో పరిశుభ్రం చేశారు. పద్మనాభం మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షులు తమటపు నాగమణి ఆధ్వర్యంలోను, పాండ్రంగి గ్రామంలో మండల బిజెపి ఉపాధ్యక్షులు మత్స సోమేశ్వరరావు ఆధ్వర్యంలోను ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహాలను నీళ్లతో కడిగి శుభ్రం చేశారు. అలాగే అంబేద్కర్ స్మృతి వనాల ఆవరణల పరిసర ప్రాంతం అంతా చెత్త చెదరాలు తొలగించి, నీళ్లతో కడిగి ముగ్గులు వేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, జ్యోతులు వెలిగించి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం మండల బిజెపి అధ్యక్షులు తమటపు నాగమణి, మాజీ అధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు మత్స సోమేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శులు సిరపరుపు అప్పారావు, కలగర్ల పేర్రాజు, మండల ఉపాధ్యక్షులు పాలూరి కృష్ణారావు,మండల మహిళా అధ్యక్షురాలు కంటుబోతు సత్యవతి, కొత్త కొవ్వాడ సంస్కృతి పాఠశాల 7వ తరగతి విద్యార్థిని సిరపరపు లోషిక, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సోమవారం ఉదయం 9 గంటలకు జరగనున్న డాక్టర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పద్మనాభం మండలంలోని ప్రతి గ్రామంలోని నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మండల బిజెపి అధ్యక్షులు తమటపు నాగమణి కోరారు.

# ప్రకృతి వ్యవసాయ మహిళా రైతులకు సన్మానం




ఆనందపురం ఏప్రిల్13 మేజర్ న్యూస్

ప్రకృతి వ్యవసాయంలో మహిళా రైతులు భాగస్వామి కావడం అభినందనీయమని ప్రకృతి వ్యవసాయ అధికారి మోహన్రావు పేర్కొన్నారు.ఆనందపురం మండలం పాలవలస గ్రామంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా పాలవలస గ్రామ పెద్దలు , ప్రకృతి వ్యవసాయ అధికారి మోహన్ రావు ప్రకృతి వ్యవసాయం చేస్తున్న మహిళా రైతులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూప్రకృతి వ్యవసాయం చేయడం వలన పెట్టుబడి తగ్గి ఎక్కువ ఆదాయం రావడం తో పాటు భూమి ఆరోగ్యం కూడా మెరుగు పడుతుందన్నారు.ఈ సందర్భంగా పాలవలస గ్రామానికి చెందిన రైతు కుమారి, పాలవలస సత్యం లను సన్మానించారుఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

# వార్డుల్లో పర్యటిస్తున్న విజయ్, పద్మావతి, రాజేష్ లకు వార్డుల ప్రజలు హారతులతో స్వాగతం.



నర్సీపట్నం, ఏప్రిల్ 13 :: నర్సీపట్నం పురపాలక సంఘంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని వార్డులను అభివృద్ధి పదంలో నడిపిస్తూ శంకుస్థాపనలు చేస్తున్న స్పీకరు అయ్యన్న సతీమణి పద్మావతి. రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి విజయ్. కౌన్సిలర్ రాజేష్ బాబు వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు వార్డుల పర్యటనలో ప్రజల నుంచి స్వాగత సత్కారాలు పోలవర్షాలతో స్వాగతం పలుకుతున్నారు. నర్సీపట్నం మున్సిపా లిటీ లో అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఆదివారం నర్సీపట్నం మున్సిపాలిటీ 18, 19, 20 వార్డులో 7వ రోజు సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, స్పీకర్ సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ ల తో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ వార్డుల్లో పర్యటిస్తున్న విజయ్, పద్మావతి, రాజేష్ లకు ఆయా వార్డుల ప్రజలు హారతులతో బ్రహ్మరథం పట్టారు. పూలవర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో గత ఆరు రోజులుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. ఎనిమిది నెలల కాలంలో మున్సిపాలిటీకి రూ. 20కోట్లు తీసుకువచ్చిన సత్తా గల నాయకుడు స్పీకర్ అయ్యన్నపాత్రుడు అని చెప్పారు. ఈ వార్డుల్లోని గ్రామాలు చాలా తక్కువ ఆదాయం గల గ్రామాలని, అలాంటి గ్రామాలను తీసుకువచ్చి ఆ రోజుల్లో మున్సిపాలిటీలో కలపడం జరిగిందన్నారు. ముందు చూపు ఉండి ఉంటే అంతా బాగుండేదన్నారు. కానీ గడిచిన ఐదు సంవత్సరాల్లో ఎక్కడా కూడా ఒక్క రూపాయి తీసుకువచ్చి ఈ గ్రామాలను అభివృద్ధి చేయాలనే ఆలోచన లేదన్నారు. కానీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో ఈ రోజుబలిఘట్టంలో మూడు వార్డులకు గాను రూ. 95 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. ఈ గ్రామాలన్నీ టీడీపీకి అండగా ఉండి వెన్నుముకలా నిలిచారని, అలాంటి గ్రామాల రుణాలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తమపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ఆ గ్రామాల్లో మట్టి రోడ్డు లేకుండా సిమెంట్ రోడ్లు వేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలియజేశారన్నారు. ఈ మేరకు ఈ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. స్థానిక యువకులు ఇక్కడ బస్టాప్ కావాలని అడగటం జరిగిందని, ఈ విషయాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు దృష్టికి తీసుకువెళతామని చెప్పారు. నర్సీపట్నం మున్సిపాలిటీని అభివృద్ధి బాటలో పెట్టడమే కాకుండా యువకులకు ఉపాధి కల్పనకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆలోచన చేస్తున్నారన్నారు. నర్సీపట్నంలో ఇండస్ట్రీ తీసుకువచ్చే ఆలోచన ఉందన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్దే ధ్యేయమన్నారు. రానున్న రోజుల్లో నర్సీపట్నంను అన్ని విధిలా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మూడు వార్డుల తెలుగుదేశం పార్టీ నాయకులు వార్డు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ రక్షణకై పోరాడుదాం



అరకులోయ,ఏప్రిల్ 13,మేజర్ న్యూస్:రాజ్యాంగ స్ఫూర్తితో లౌకిక, ప్రజాస్వామ్య రక్షణ కోసం పోరాటం చేద్దామని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్, బస్కీ మాజీ ఎంపీటీసీ బురిడి. దశరథ్ పేర్కొన్నారు. మండలంలోని గుగ్గుడు గ్రామంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను గిరిజనులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటైన సమావేశంలో పొద్దు.బాలదేవ్, బురిడి.దశరథ్ మాట్లాడుతూ ఆదివాసీ హక్కులు,చట్టాల అమలు కోసం కూడా పోరాడుదామన్నారు. భారతదేశం దశ దిశ నిర్దేశం చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు ఉండాలని, దేశంలో సమగ్ర అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారని వారు చెప్పారు.పర్యాటక అభివృద్ధి పేరిట1/70 చట్టం సవరణ చేస్తామని,పెసా చట్టం, అటవీ హక్కుల చట్టం ఉల్లంఘిస్తూ ఖనిజ సంపద, సహజ వనరులను ఆదానీ, అంబానీలకు దారాదత్తం చేస్తున్నారని వారు విమర్శించారు.సార్వత్రిక ఎన్నికలకు ముందు జీవో నెంబర్ 3కు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వ నాయకులు ఆ హామీలను అమలు చేయకుండా మర్చిపోవడం బాధాకరమని వారన్నారు. నిరుద్యోగ సమస్య నిర్మూలనలో భాగంగా స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని బాలదేవ్,దశరథ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుగ్గుడు గ్రామ గిరిజన పెద్దలు బురిడి.కొండ,పూజారి.సద్దు, కిల్లో.సొనబాబు,గొల్లూరి. బసవ,నాగేశ్వరరావు,బలరాం, అచ్చుమ్మ, మొత్తి, రోహిల, కలిమ,రంభ,ఇరమ్మ తదితరులు పాల్గొన్నారు

# నేడు పెంటమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం




గాజువాక, ఏప్రిల్ 13 ,మేజర్ న్యూస్

నెల్లిముక్కు గ్రామపంచాయతీ,నిర్వాసితుల గ్రామాల ఆరాధ్యదైవం పెదగంట్యాడ పెంటమాంబ అమ్మవారి అనుపు మహోత్సవం పండుగ సోమవారం నాడు అంగరంగ వైభవంగా జరగనున్నది. అమ్మవారిని వేకువజాము 1గంట నుంచి దర్శించుకునేందుకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూ లైన్ లో వేచి ఉన్నప్పుడు ఎటువంటి అసౌకర్యాలకు గురికాకుండా ఆలయ కమిటీ సభ్యులు, పోలీసు యంత్రాంగం అన్ని ఏర్పాట్లను ముమ్మరం చేశారు. విశాఖ నలుమూలలు, రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి అమ్మవారిని భక్తులు దర్శించుకోనున్నారు. సాయంత్రం అనుపు మహోత్సవములో భాగంగా బండ్ల వేషాలు, బాణా సంచాలతో భారీ ఊరేగింపు నడుమ అనుపు నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గత 15 రోజులుగా పెంటమాంబ అమ్మవారి అనుపు మహోత్సవం పురస్కరించుకొని గ్రామ పురవీధుల్లో ఘట్టాలు ఊరేగింపు, సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించే బాధ్యత అందరిది - మాజీ ఎంపి జీవీఎల్



గాజువాక, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్

గాజువాక లంకా మైదానంలో హిందూ ధర్మ పరివార్ ఆధ్వర్యంలో మేలుకో హిందూ మేలుకో అనే నినాదంతో హిందూ మహాసభ జరిగింది. ముఖ్య అతిధిగా బిజేపి మాజీ ఎంపి జీవీఎల్ నరసింహారావు, ఆంధ్ర రాష్ట్ర సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీనివాసానందసరస్వతి , బాలా త్రిపురేంధ్ర స్వామీజీ,యోగారాజు,రాందాస్ గురూజీ,మాజీ ఎంఎల్సి పివిఎన్ మాధవ్,బిజేపి నాయకులు కరణంరెడ్డి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు. మొదట జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మాన్ని కాపాడే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. హిందూ ధర్మం యొక్క విశిష్టతను తెలియజేస్తూ స్వామీజీలు ప్రవచనాలు చెప్పారు. మన పూజా విధానంలో కూడా సర్వే జనా సుకునో భవంతు అని అంటామని దాని అర్థం ప్రపంచంలో వున్న ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటామని అన్నారు. ఇటీవల ప్రయాగలో జరిగిన మహా కుంభమేళా ద్వారా హిందువుల ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పామని, సరికొత్త చరిత్ర సృష్టించామని అన్నారు. మహిళల, పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేసారు. నిర్వాహకులు నాగబాబుశర్మ, కృష్ణారెడ్డి,సంతోష్ ,జగన్నాథం మాట్లాడుతూ కార్యక్రమానికి సహకరించిన ధాతలకు , హాజరైన ముఖ్య అతిథులకు , వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. హిందూ ఆలయాల పరిరక్షణకు,అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బాటా శ్రీను, కృష్ణంరాజు, గూటూరు శంకరరావు, బొండా యల్లాజీరావు,మారిశెట్టి వెంకటరమణ,కాథా బాలకృష్ణ, అశోక్,నాగేశ్వరరావు, బొత్స దిలీప్ , ఆకుల అప్పలసూరి పాల్గొన్నారు.

## నేడు అయ్యప్ప స్వామి జన్మదిన పూజ మహోత్సవం



సంతబొమ్మాళి, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ :

మండలంలో నౌపడ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప మందిరంలో అయ్యప్ప స్వామి జన్మదినం పూజ మహోత్సవ వేడుకలు నేటి (సోమవారం) నుండి ఘనంగా నిర్వహించనునట్లు శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప మందిర నిర్వాహకులు తెలిపారు. పుణ్యాహవచనం, పీఠం ప్రతిష్ట , 18 మెట్లకు కర్పూర హారతి,పడిపూజ , హెూమము అభిషేకాలు , పూర్ణాహుతి, తిరు వీధి, కోలాటంతో స్వామివారి ఊరేగింపు తదితర కార్యక్రమాలు శ్రీ రాజేశ్వరి జ్యోతిషాలయం వ్యవస్థాపకులు అయ్యప్ప మాలధారణ గురుస్వామి బ్రహ్మశ్రీ బాల మురళీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే మధ్యాహ్నం 12 గంటల నుంచి మహా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అయ్యప్ప స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించాలని నౌప డ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప మందిర నిర్వాహకులు కోరారు.

## మౌలిక వసతులకు
# అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.

### రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా శాఖ మంత్రి కొండపల్లి.



పలాస,ఏప్రిల్ 13,మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర సూక్ష్మ, చిన్న,మధ్య తరహా శాఖామాత్యులు కొండపల్లి శ్రీనివాస్ కోరారు.మంత్రి శ్రీనివాస్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం విజయనగరంలో గల వారి స్వగృహంలో పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమీషనర్ నడిపేన రామారావు మర్యాద పూర్వకంగా కలసి పుట్టినరోజు శుభాకాంక్షలను తెలిపారు.ఈ సందర్భంగా పలాస కాశీబుగ్గ పురపాలక సంఘంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి ఆరా తీశారు.ముఖ్యంగా ఇటీవల పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కృషి,చొరవతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జోక్యంతో ఉద్దానం మంచినీటి ప్రాజెక్ట్ నుంచి 5 ఎమ్.ఎల్.డి. వాటర్ ను పురపాలక సంఘానికి సప్లై చేయటానికై జరిగిన విషయాన్ని కూడా ప్రస్తావించి,దానికి సంబంధించిన పనుల పురోగతిపై ఆరా తీసారు.తక్షణమే పైప్ లైన్ పనులను పూర్తి చేసి,జంట పట్టణాల ప్రజల దాహార్తిని తీర్చాల్సిందిగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు.

# మృతుల కుటుంబాలకు 15 లక్షలు చొప్పున ఎక్స్ గ్రేషియా

### క్షతగాత్రులకు ప్రభుత్వ ఖర్చులతో వైద్యం

### రాష్ట్ర హెూం శాఖ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత

అనకాపల్లి ప్రతినిధి ,ఏప్రిల్ 13, మేజర్ న్యూస్: కోటవురట్ల మండలం కైలాసపట్నం గ్రామంలో బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ప్రమాద సంఘటనలో మరణించిన మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం 15 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించడం జరిగిందని, క్షతగాత్రులను మెరుగైన వైద్య నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి కి మరియు విశాఖపట్నం కె. జి. హెచ్. తరలించడం జరిగిందని వారి పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం జరిగిన ప్రమాద సంఘటన ప్రదేశాన్ని హెూం మంత్రి వంగలపూడి అనిత, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ తుహిన్ సిన్హా సందర్శించారు. సంఘటన జరిగిన సమాచారం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ప్రమాద స్థలానికి చేరుకొని పేలుడుకు కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోటవురట్ల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న క్షతగాత్రులను వెంటనే విశాఖపట్నం కెజిహెచ్, నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి కి తరలించుటకు ఏర్పాట్లు చేసి, సహాయక చర్యలను పర్యవేక్షించారు. క్షతగాత్రుల బంధువులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత సంఘటన ప్రదేశాన్ని సందర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ సంఘటన చాలా దురదృష్టకరమని, దుర్ఘటనలో 8 మంది చనిపోయారని, 8 మంది గాయపడ్డారని తెలిపారు. మరణించిన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు. దురదృష్టకర సంఘటన పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, సహాయక చర్యలపై ఆరా తీశారని, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం మృతుల కుటుంబాలకు 15 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ సంఘటనలో గాయపడిన వారిలో ఆరుగురిని మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం విశాఖపట్నం కెజిహెచ్ కు, ఇద్దరిని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని, వారికి కావలసిన పూర్తి వైద్య సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ప్రాథమిక సమాచార ప్రకారం బాణసంచా ప్రమాదం జరిగిన సమయంలో కర్మాగారంలో 16 మంది పని చేస్తున్నారని, వారిలో ప్రాథమిక సమాచార ప్రకారం మందుగుండు తయారీ సమయంలోనే ఒత్తిడి గురై పేలుడు సంభవించినట్లు తెలియజేశారని, ప్రమాద సంఘటనపై పూర్తి విచారణకు ఆదేశించామని క్లూస్ టీం, ఫోరెన్సిక్ నిపుణులు ఆధారాలు సేకరిస్తున్నారని, విచారణ అనంతరం పేలుడు జరుగుటకు గల కారణాలు తెలుస్తాయన్నారు.



## రోడ్డు ప్రమాద బాధితునికి
# 80600 ఆర్థిక సహాయం

సంతబొమ్మాళి, ఏప్రిల్ 13,మేజర్ న్యూస్ :

మండలంలో మర్రిపాడు గ్రామపంచాయతీ ప్రజలు ఉదారవాదం అందరినీ ఆకట్టుకుంటుంది. వివరాల్లోకి వెళ్తే విజయనగరం జిల్లా రణస్థలం మండలం రామచంద్రాపురం గ్రామ వాస్తవ్యులు ఎస్ వి రమణ అనే 34 సంవత్సరాల యువకుడు గత 20 రోజుల క్రిందట రణస్థలం సమీపంలో జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా నిలిపి ఉన్న లారీని బలంగా ఢీకొనడంతో రమణ అనే యువకుడికి తలకి తీవ్రమైన గాయాలు పాలయ్యారు . నిరుపేద కుటుంబానికి చెందిన రమణ అనే వ్యక్తికి ఇద్దరు పసిపిల్లలు ఉండడంతో క్షతగాత్రుడు కి చికిత్స నిమిత్తం లక్షలలో అవసరం ఉండటం వలన నిరుపేద కుటుంబానికి చెందిన రమణకు నిండు ప్రయాణం నిలబెట్టి తన పిల్లలకి తండ్రి అయ్యేలా కాపాడుకోవాలని ధోరణితో మర్రిపాడు ప్రజలు ఉమ్మడిగా 80600 ఆర్థిక సహాయం చేసి తమ ఉదారవాదాన్ని చాటుకున్నారు. ప్రస్తుతం రమణ క్షతగాత్రుడు విశాఖపట్నంలో ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉన్నారు. గాయపడిన క్షతగాత్రుడు కి శనివారం ఉదయం మరిపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి మరియు సంతబొమ్మాళి మండల మాజీపిఎస్ఎస్ అధ్యక్షులు రాంప్రసాద్ చేతుల మీదుగా మర్రిపాడు లో ఉన్న తమ అత్తమామలకు 80, 600 రూపాయలు నగదును అందజేశారు . ఈ కార్యక్రమంలో మర్రిపాడు గ్రామపంచాయతీ యువకుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు భావితరాలకు మార్గ దర్శకాలు

### బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలవలస వైకుంఠ రావు.



పలాస ఏప్రిల్ 13 మేజర్ న్యూస్.

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు భావితరాలకు మార్గదర్శకాలు అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పాలవలస వైకుంఠ రావు అన్నారు.రాష్ట్ర పార్టీ ఆదేశాలు మేరకు ఆదివారం పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద గల భారత రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రపరచి అక్కడ దీపాలు,అగరవత్తులు వెలిగించి అంబేద్కర్ కు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పాలవలస వైకుంఠ రావు,టౌన్ అధ్యక్షులు పొట్నూరు తరకేస్వర రావు,సీనియర్ నాయకులు పైల రాజారత్నం నాయుడు, కంచరాన బుజ్జి,టౌన్ ప్రధాన కార్యదర్శి హనుమంతు రామారావు,ఉపాధ్యక్షులు బోండా శ్రీనివాస రావు,కోశాదికారి కోమటూరి పాపారావు,టౌన్ కార్యదర్శులు బెవర షణ్ముఖ రావు,అన్నెపు వైకుంఠ రావు,గోంటి అప్పారావు,లాక్కోజు ధర్మారావు,హనుమంతు శంకర రావు,భూర్జిపేట హరికృష్ణ,కణితి శారధ,యం శ్రీను తోపాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కగార్ పేరుతో నక్సలైట్ నిర్మూలన అసాధ్యం.

**అసమానతలున్న సమాజంలో ఉద్యమాలు అనివార్యం.**

**న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు సాధినేని.**

**పైలా ఆశయాల కొనసాగింపే నిజమైన విప్లవ నివాళి.**

**పైలా 15 వ వర్ధంతి సభలో ఉద్యమ నేతలు.**

పలాస,ఏప్రిల్ 13,మేజర్ న్యూస్.

అసమానతలు ఉన్న సమాజంలో ఉద్యమాలు అనివార్యమని, కగార్ పేరుతో నక్సలైట్ నిర్మూలన అసాధ్యమని న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వరరావు అన్నారు.ప్రజల విరాళాల సొమ్ము తన చుట్టూ ఉన్నా చల్ది అన్నమే తిన్న వ్యక్తి పైలా వాసుదేవరావు అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు సాధినేని వెంకటేశ్వరరావు అన్నారు.ఆయనకు క్యాన్సర్ వచ్చినా ప్రభుత్వ ఆసుపత్రి గాంధీ ఆసుపత్రిలోనే వైద్యం చేసుకున్నారని,చనిపోయే వరకూ ప్రజల సంపదకు పోరాటాల ద్వారా రక్షకుడిగా ఉన్నారని,సొంతానికి కాకుండా జనం కోసమే పని చేసిన మహనీయుడు పైలా అని ఆయనను ప్రశంసించారు.శ్రీకాకుళ గిరిజన రైతాంగ సాయుధ పోరాట యోధుడు,సిపిఐ న్యూ డెమోక్రసీ సీనియర్ నేత పైలా వాసుదేవరావు 15వ వర్ధంతి సభ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పలాసలో ఆదివారం జరిగింది.న్యూడెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ అధ్యక్షత వహించిన ఈ సభలో సాధినేని మాట్లాడుతూ ప్రశ్నించే వాళ్లను చిత్రహింసలు పెడుతున్నారు,ఇంకా ఎదురు తిరిగితే ఎన్కౌంటర్ చేస్తున్నారని.. వీరంతా పైలా వారసులని..అమరుల ఆశయ సాధనకు మనమంతా కృషి చెయ్యాలని సాధినేని పిలుపునిచ్చారు.ఒడిశా రాష్ట్ర సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు బాలచంద్ర షడంగీ మాట్లాడుతూ ఆదివాసీలపై ప్రభుత్వమే రాజ్య హింసకు దిగుతోందని,పాలకులు కార్పొరేట్లకు వత్తాసుగా నిలుస్తున్నారని,ప్రజలకు అండగా మనం నిలబడాల్సి ఉందని షడంగీ అన్నారు. పైలా బలిదానం వృధా కాదని,శ్రీకాకుళం మట్టికి ఆ శక్తి ఉందని అన్నారు.సంక్షేమం ఇంకా దేశంలో కొనసాగుతోందంటే దేశంలో ఎంత దౌర్భాగ్యం ఉందో తెలుసుకోవాలని, దీన్ని కేంద్ర,రాష్ట్ర పాలకులు గొప్పగా చెప్పుకోవడం సిగ్గు చేటని అన్నారు.సీపీఐ యం యల్ న్యూ డెమోక్రసీ ఏపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి.ప్రసాద్ మాట్లాడుతూ విప్లవ అనుభూతిపరులు మైదాన ప్రాంతంలో వేలాదిమంది ఉన్నారని,ఈ సభ నిర్వహణకు ఆర్థిక సాయం కోసం వెళ్తే మాకు తెలిసిందని, పార్టీ నిర్మాణం మరింత జరగాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రజాతంత్ర భారత్ కోసం మోడీ,అమిత్ షా నేతృత్వంలోని కర్కశ సర్కార్ పై వివిధ రూపాల్లో పోరాటం చేయాల్సిన బాధ్యత మన భుజస్కంధాలపై ఉందని అన్నారు.ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ ప్రజలకు ఉపయోగపడాలని,అలాకాకుండా నిరుద్యోగం పెంచే విధంగా ఉంటే పిడికిలి



బిగించాల్సిందేనని అన్నారు.విదేశీయులకు కొంత అంబానీ,అదానీలకు దేశ సంపదను పంచేస్తున్నారని,మౌనం వహిస్తే సమాజం ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. మానవత్వం పెరగాలంటే కమ్యునిజం ప్రపంచంలో పెరగాలని విజ్ఞప్తి చేశారు.పైలా వాసుదేవరావు కుటుంబ సభ్యులకు విప్లవ అభినందనలు తెలిపారు.ఈ దేశాన్ని వఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యకులు ఎం.వెంకటేశ్వరులు మాట్లాడుతూ అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నా కడవరకూ విప్లవ బాట పట్టిన యోధుడు పైలా అని కొనియాడారు. హిందూ ఫాసిజం శక్తులను బలంగా ఎదుర్కోవాలన్నారు.పీఓడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.రమణి మాట్లాడుతూ చెల్లాచెదురైన విప్లవకారులను ఏకం చేయడానికి పైలా పడిన పాట్లు,కృషిని ఆమె గుర్తు చేశారు.అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్ తన మాట పాటలతో సభను ఉర్రూతలూగించారు.పైలా స్మృతి గీతాన్ని ఆలాపన చేశారు.పీడీఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో ఉమ్మడిగా పోరాడి ప్రజలు తిరగ బడాల్సిన సమయం ఇప్పుడు నెలకొందని అన్నారు.

## ముందుగా గుర్తిస్తే క్యాన్సర్ నుంచి కాపాడవచ్చు

**ఏషియన్ క్యాన్సర్ ఆసుపత్రిని ప్రారంభించిన కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్**



శ్రీకాకుళం టౌన్, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ :

క్యాన్సర్ ను ముందుగా గుర్తించడమే

ప్రాణాంతకమైన క్యాన్సర్ నుంచి కాపాడుకోవడానికి ఏకైక మార్గం కేంద్ర విమానయాన శాఖ మంత్రి కిందిరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని డే అండ్ నైట్ జంక్షన్లో ఏసియన్ క్యాన్సర్ ఆసుపత్రిని కేంద్రమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేసుకోవాలన్నారు. ప్రాథమిక దశలోనే క్యాన్సర్ ను గుర్తించినట్లయితే వైద్యం ద్వారా నయం చేసుకోవచ్చని అన్నారు. దేశంలో క్యాన్సర్ వ్యాధి శరవేగంగా వ్యాప్తి చెందుతుందని, ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలన్నారు. మెరుగైన వైద్య చికిత్సలు అందించేందుకే జిల్లాలో క్యాన్సర్ ఆస్పత్రులను ఏర్పాటు చేస్తున్నారని అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సీనియర్ వైద్యులు అమ్మనాయుడు, సనపల నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వడ్డాది లో పూర్వా విద్యార్థులు 22 ఏళ్ల తర్వాత అపూర్వ కలయిక



బుచ్చయ్యపేట, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ :- మండలంలో

2002-03లో విద్యా సంవత్సరంలో వడ్డాది శ్రీ కేఏడి జడ్పీ హైస్కూల్లో టెన్త్ పూర్తిచేసిన పూర్వ విద్యార్థులు 22 ఏళ్ల తరువాత ఆదివారం కలిశారు. విద్య ఉద్యోగ వ్యాపారం నిమిత్తం ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా తాము చుదువుకున్న హైస్కూల్లోనే సమావేశమై నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఆటపాటలతో రోజంతా ఉల్లాసంగా గడిపారు. అప్పటి గురువులు ఎన్ రమణ (మాజీ ఎంఈఓ) ఎం ఏసుదాసు(మాజీ ఎంఈఓ), నాగేశ్వరరావు,ఎస్వి సత్యనారాయణ, పాచిల వెంకట రమణ,ఏ.పోలిబాబులను సత్కరించారు. హైస్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటారు.

## మహనీయుడు అంబేద్కర్ బాటలో నడవాలి.

**అంబేద్కర్ కొందరువాడు కాదు..అందరివాడు.**

**న్యాయవాది దువ్వాడ శ్రీధర్( బాబా)**



పలాస, ఏప్రిల్ 13 మేజర్ న్యూస్.

బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత ప్రజల ఆస్తి అని,ఆ మహనీయుని మార్గంలో మనమంతా నడవాలని ప్రముఖ న్యాయవాది దువ్వాడ శ్రీధర్ ( బాబా) అన్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన పలాస లో మాట్లాడుతూ..దేశ మేధావి అంబేద్కర్ తన జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని అవమానాలను భరించి భారత రాజ్యాంగాన్ని రచించి నేడు మహనీయుడుగా మనందరి హృదయాల్లో నిలిచి గౌరవించబడుతున్నారని శ్రీధర్ పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరు వాడు కాదని..అందరి వాడన్నారు. ప్రతి ఒక్కరు చదువుకోవాలని,అందరికీ సమానంగా భూమి ఉండాలని,21 సంవత్సరాలు నుండి ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని,పురుషులతో సమానంగా స్త్రీలకు హక్కుల కల్పించాలని,ఆదివాసీలు, దళితులు తో పాటు బీసీలకు కొన్ని హక్కులు ఉండాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక దశలో ఈ హక్కుల సాధన కోసం తాను మంత్రి పదవి త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని దువ్వాడ శ్రీధర్ ఆయనను కొనియాడారు. బాల్యం నుంచే కష్టాలను అనుభవించి మొక్కవోని దీక్షతో జ్ఞానం వైపు ప్రయాణించిన బహు బాటసారి అంబేద్కర్ అని కొనియాడారు.జీవితంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తాను అనుకున్న ఆశయ సాధన కోసం దృఢ సంకల్పంతో పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అని చెప్పారు. కుల తత్వాన్ని, అస్పృశ్యత ను రూపుమాపడానికి కంకణం కొట్టుకుని ఏ కులం పునాదుల పైన ఒక నీతిని గాని జాతిని గాని నిర్మించలేమని చెప్పిన గొప్ప మేధావి అన్నారు.దేశ ప్రజలందరూ అభివృద్ధి పథంలో నడవాలంటే అంబేద్కర్ ఆశయాలు ముందుకు తీసుకెళ్తూ పనిచేయలన్నారు. అప్పుడే దేశం,రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందు వెళు ్తందని దువ్వాడ శ్రీధర్ ఆశా భావాన్ని వ్యక్తం చేశారు

## ఘనంగా ఆంధ్ర బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో మట్టల ఆదివారం




భీమునిపట్నం, ఏప్రిల్ 13, మేజర్ న్యూస్ : భీమిలి ఆంధ్ర బాప్టిస్ట్ చర్చ్ సంఘం వారు యేసుక్రీస్తు మెరుషలేము జయప్రవేశం పుష్క రించు కొని మట్టల ఆదివారం ను ఘనంగా ఆచరించారు. ఏసుక్రీస్తు వారు పిలవబడుట ముందు శుభ శుక్రవారం ముందు ఆదివారం ఈ జయోత్సవ పండగ ని ఆచరించడం ఆన వాయితీ. ఈత మట్టలను పూలతో అలంకరించి ప్లే కార్డులు పట్టుకొని సంఘ సభ్యులందరూ భీమునిపట్నం పురవీధుల్లో ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమం లో సంఘ అధ్యక్షులు కె. ఎస్. ఏం. సుధాకర్, పి. ఎస్. చందు, ఆల్బర్ట్ సుదర్శన్, విలియం కేరి, స్టీవెన్, ఎస్. మోహన్ కుమార్, విజయమ్మ రోనాల్డ్, పెద్దలు,యువజనులు, స్త్రీలు పాల్గొన్నారు. రెవ. వి. గిడియన్ విజయ్ కుమార్ వాక్య సందేశం ఇచ్చి, ఆశీర్వదించారు.

## బిజెపి నేతలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా దీపోత్సవ కార్యక్రమం



టెక్కలి మేజర్ న్యూస్:13

భారతీయ జనతా కేంద్ర పార్టీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా టెక్కలి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ ఆధ్వర్యంలో టెక్కలి అంబేద్కర్ భవన వద్ద ఉన్న డా,, బీమ్ రామ్ అంబేద్కర్ విగ్రహాన్ని పరిశుభ్రత చేస్తూ, పరిసరాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం రాజ్యాంగ నిర్మాత, దేశ ప్రజలకే దిశ నిర్దే నిర్దేశం చేసిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్ ని స్మరించుకుంటూ ఘన నివాళులర్పిస్తూ దీపోత్సవం కార్యక్రమం నిర్వహించడం. జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి, టెక్కలి నియోజకవర్గ కో కన్వీనర్ లక్ష్మీనారాయణ, బిజెపి యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజకుమార్, మండల ప్రధాన కార్యదర్శి రాజారావు, బీజేపీ మండల అధ్యక్షులు రమేష్, జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ లింగరాజు, శ్యామ్, నాయకులు పాల్గొన్నారు

## పెంట గ్రామంలో హనుమాన్ జయంతి విజయోత్సవ ఉత్సవాలు:



బొబ్బిలిరూరల్, ఏప్రిల్13: మేజర్ న్యూస్: బొబ్బిలి మండలం పెంట గ్రామం లో వేగావతి నదీ తీరంలో వెలసియున్న శ్రీఅన్న పూర్ణసహిత నగరేశ్వరస్వామి దేవాలయంలో చైత్రమాసపౌర్ణమి మరియు శ్రీహనుమత్ విజయోత్సవ ఆదివారం జరిగింది. ఈ శుభసందర్భంగా సమరసతసేవా ఫౌండేషన్ డివిజన్ ధర్మప్రచారక్ ధూపంవాసు ఆద్వర్యంలో ప్రత్యేకపూజలతో పాటు సామూహికంగా దీపారాధన గావించారు. ఈసామూహికంగా దీపం లేదా హారతి బిళ్లలను వెలిగించుటవలన గాలిలో వైరస్ వివిధ రకాల విషవాయువులు పోయి సంపూర్ణంగా స్వచ్ఛమైన ప్రాణవాయువు లభిస్తుందని అన్నారు. భక్తులు మహిళలు అధికంగా పాల్గొన్నారు.







# మా మాట నిలబెట్టుకున్నాం అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి చిత్రం

## ఆద్యంతం సినిమా హాల్లో నవ్వులు పుయిస్తుంది.. హీరో ప్రదీప్ మాచిరాజుల

విశాఖపట్నం, మేజర్‌న్యూస్ యూంకర్ ప్రదీప్ మాచిరాజు ప్రధాన పాత్రలో నటించిన సరికొత్త చిత్రం 'అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి' దీపిక పిల్లి కథానాయిక. దర్శకద్వయం నితిన్-భరత్ దీనిని రూపొందించారు. శుక్రవారం ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తాజాగా ఈ సినిమా సక్సెస్ టూర్ నగరంలో జరిగింది. అనంతరం దశపల్ల హోటల్లో జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న ప్రదీప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ చిత్రానికి సపోర్ట్ చేసిన మహేష్ బాబు, రాంచరణ్ కి ధన్యవాదాలు చెప్పారు.ఈరోజు మాకెంతో సంతోషంగా ఉంది. ఏప్రిల్ 11వ తేదీని మా జీవితాల్లో మర్చిపోలేం. మా చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించిన రోజు అది. సినిమా ఆద్యంతం ప్రేక్షకులు నవ్వుకుంటారని మేము మాటిచ్చాం. ఆ మాట నిలబెట్టుకున్న రోజు అది. మాకెంతో సపోర్ట్ నిలిచిన డిస్ట్రిబ్యూటర్స్ కి ధన్యవాదాలు అన్నారు..

ప్రేక్షకుల ఒరిజినల్ రియాక్షన్స్ చూడాలనే ఉద్దేశంతో థియేటర్లలో దాక్కొని సినిమా చూశాం. వాళ్లు ఎంతగానో నవ్వుతుంటే మాకెంతో సంతోషంగా అనిపించింది. ఇలాంటి క్లీన్ కామెడీ ఎంటర్టైనర్ చూసి చాలా రోజులు అయిందని వారు అంటున్నారు. ఇలాంటి కథను రాసి.. అందులో మమ్మల్ని భాగం చేసిన దర్శకులు నితిన్, భరత్ కి ధన్యవాదాలు. అలాగే ఈ సినిమా కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికీ థాంక్యూ" అని ప్రదీప్ తెలిపారు. నటుడు నాని త్వరలో ఈ సినిమా చూడనున్నారని ఆయన చెప్పారు. ప్రేక్షకుల నుంచి వస్తోన్న స్పందన చూసి నాని తనకు ఫోన్ చేశారని తెలిపారు. సినిమా విజయం పట్ల కంగ్రాట్స్. చెప్పారన్నారు.అనంతరం కమెడియన్ జబర్దస్త్ గెటప్ శ్రీను మాట్లాడుతూ మంచి క్యారెక్టర్ ఇచ్చి ప్రేక్షకులను ఆద్యంతం నవ్వించే అవకాశం కల్పించినందుకు దర్శకలకు ధన్యవాదాలు తెలిపారు సినిమా మొత్తం నాతో పాటు వెన్నెల కిషోర్ సత్య బ్రహ్మానందం గారి లాంటి సీనియర్ యాక్టర్స్ తో మేము చేసిన సీన్స్ కడుపుబ్బ నవ్వించడం తమకిఆనందాన్ని కలిగిస్తుంది అన్నారు..అనంతరం హీరోయిన్ దీపిక మాట్లాడుతూ.. ప్రేక్షకులు ఇంతగా ఈ చిత్రాన్ని ఆదరించడం సంతోషంగా ఉందన్నారు.. దర్శకులు నితిన్-భరత్ మాట్లాడుతూ మేముస్ ఏది నమ్మి నిర్మించమో అది ఈ రోజు సక్సెస్ ద్వారా సంతోషంగా ఉందన్నార

# ఆన్లైన్ ఎగ్జామ్లో మరో కుట్ర కోణం..

## న్యాయం చేయమని ఎగ్జామ్ సెంటర్ ముందు విద్యార్థులు ఆందోళన....

(సూర్య ప్రధాన ప్రతినిధి, విశాఖపట్నం)

విశాఖపట్నం పెందుర్తి చినముసిడివాడ జియాన్ ఎగ్జామ్స్ సెంటర్లో మాస్ కాఫీ జరిగిందని విద్యార్థులు ఆందోళన... బీహెచ్ఈఎల్ సూపర్వైజర్ పోస్టుకు ఎగ్జామ్స్ సెంటర్లో ఆన్లైన్ పరీక్షలు కి హాజరైన విద్యార్థులు అయితే కొంతమంది విద్యార్థులు హాల్ టికెట్ వెనుక భాగాన ఆన్సర్లు ప్రింట్ చేసి నిర్వాహకులు ఇవ్వడంతో దీన్ని పసిగట్టిన విద్యార్థులు తమకు న్యాయం చేయాలని ముఖ్యంగా మెకానికల్ ఇంజనీరింగ్ చదువుకునే మాకు ఉద్యోగాలు చాలా తక్కువగా ఉంటాయి రాకరాక ఒక నోటిఫికేషన్ వస్తే అందులోని సుమారుగా దేశ మొత్తం మీద 30000 మంది పరీక్షలు రాస్తున్నారు ఇలా ఎగ్జామ్ నిర్వాహకులే ఆన్సర్ లు అందిస్తే మా భవిష్యత్తు ఏంటి ఇలా జరిగితే మాకు మళ్ళీ ఉద్యోగుల ఎప్పుడు వస్తాయి మా



భవిష్యత్తు ఏంటి అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

## జనసేన నాయకుడు ధనంజయ పై హత్యాయత్నం

రామభద్రపురం మేజర్ న్యూస్ మండల కేంద్రంలో ఆదివారం రాత్రి జరిగిన జనసేన నాయకుడు మహంతి ధనంజయ నాయుడు పై అదే గ్రామానికి చెందిన బోని అక్కు నాయుడు అత్యాయత్నం చేయబోయాడు మండల కేంద్రంలో పశు వైద్యశాల స్థల విషయంలో ధనంజయ పోరాటం సాగించారు పాటు హైకోర్టులో పిటిషన్ వేయించారు ఆ స్థలం ఒక నాయకుడు కబ్జా చేయడంతో కోర్టు ఆశ్రయించాడు అప్పటినుంచి అతనిపై కక్ష పెంచుకుని అతని హత్య చేస్తే ఆ స్థలం క్లియరెన్స అవుతుందిఆశతో మద్యం మత్తుతో అతను తలపై దాడి చేసి చంపబోయాడు ఎనుక భాగంపై కత్త నరకడంతో బాగా గాయం అయింది ఈ విషయం పోలీసులకు తెలియడంతో వెంటనే స్పందించి బొబ్బిలి ప్రభుత్వ ఆసుపత్రికితరలించారు ఎస్సై వెలమల ప్రసాద్ రావు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు అని తెలిపారు

## ఎన్ యు జె (ఐ) జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన శశి



విశాఖ పట్నం, మేజర్ న్యూస్: నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా జాతీయ కార్యదర్శిగా నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ శశి బి.ఎస్.ఎస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ లో జరిగిన ఎన్ యు జె సమావేశాల్లో ఎన్నిక ప్రక్రియ జరిగింది. శశి ఎన్ యు జె జాతీయ కార్యదర్శిగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన సభలో ఎన్ యు జె కి ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ అభినందించారు. శశి గతంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గానూ, అదేవిధంగా న్యూస్ పేపర్స్ అసోసియేషన్ గతంలో లీడ్ ఇండియా పబ్లిషర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా కూడా శశి పనిచేశారు. ఇలా పలు కీలక బాధ్యతలను నిర్వర్తించి పాత్రికేయులు, ప్రింట్ మీడియా పబ్లిషర్ల సంక్షేమానికి శశి ఎంతగానో కృషి చేశారు. ఎన్ యు జె (ఐ) జాతీయ కార్యదర్శిగా ఎన్ని కావడం పట్ల శశి సంతోషం వ్యక్తం చేశారు. తనకు మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా రంగాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు, ఫోటో, వీడియో జర్నలిస్టులు, ఇతర సిబ్బంది సమస్యల పరిష్కారానికి తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. తనపై ఎంతో విశ్వాసం ఉంచి ఎన్ యు జె కార్యదర్శిగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనను అన్ని విధాలుగా ప్రోత్సహించిన జాప్ వ్యవస్థాపకులు ఉప్పల లక్ష్మణ్, రాష్ట్ర, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇతర కార్యవర్గ సభ్యులకు శశి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేశారు.

# దశపల్లా హొటల్ లో సమావేశమైన కూటమి ప్రజా ప్రతినిధులు



విశాఖపట్నం మేజర్ న్యూస్ మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెట్టిన నేపథ్యంలో దశపల్లా కోర్టు హొటల్ లో కూటమి ప్రజాప్రతినిధులు ఆదివారం సమావేశమయ్యారు. మేయర్ ఎన్నిక నేపథ్యంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాస్ విశాఖ ఎం పి శ్రీ ఎం. శ్రీ భరత్ గారు, ఎమ్మెల్యే లు శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు, శ్రీ విష్ణు కుమార్ రాజు, శ్రీ కొణతాల రామకృష్ణ , శ్రీ వంశీ కృష్ణ శ్రీనివాస్ శ్రీ గంటా శ్రీనివాసరావు శ్రీ గణబాబు పంచకర్ల రమేష్ బాబు గారు, ఎం ఎల్ సి శ్రీ వేపాడ చిరంజీవి చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్, ఎన్ టి ఆర్ వైద్య సేవ చైర్మన్ శ్రీ సుధాకర్, విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఏపీ కార్పొరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ శ్రీ గండి బాబ్జీ , జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్ లీడర్ శ్రీ పీలా శ్రీనివాస్ తదితరులు సమావేశమయ్యారు. జీవీఎంసీ మేయర్ చేజిక్కించు కోవటం కోసం జరిగే ఎన్నిక పై చర్చించారు. ఎం పి, ఎమ్మెల్యే లు తమ అభిప్రాయాలను తెలియజేశారు. జీవీఎంసీ మేయర్ సాధించేందుకు అవసరమైన బలం ఉన్నందున అవిశ్వాసం నెగ్గేందుకు ఎన్నిక జరిగే రోజు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు.